
## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## తహసీల్దార్ కార్యాలయంలో సమగ్ర సమీక్ష సమావేశం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 129 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 06 మే 2026


## బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

**జనాదేశాన్ను చోరీ చేసిన బిజెపి: మరోమారు రాహుల్ విమర్శలు**



**న్యూఢిల్లీ,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** బెంగాల్, అసోంలో ఓటు చోరీ జరగిందని విపక్షనేత రాహుల్ మరోమారు ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఓటమి చెందడంతో కొందరు కాంగ్రెస్ నేతలు సంబరాలు చేసుకోవడంపై

మిగతా2లో...

## శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

- ప్రభుత్వం ఏర్పాటుపై సమావేశంలో చర్చ
- మెజార్టీ కోసం గవర్నర్‌ను15 రోజులు గడువు కోరిన టివికె
- పొత్తు కోసం ఎవరినీ అడుక్కోబోమని స్పష్టీకరణ



**చెన్నై,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తమిళనాడులో అత్యధిక స్థానాలు సాధించిన టీవీకే పార్టీ మెజారిటీకి కొద్ది దూరంలో ఉంది. ఇదే సమయంలో పార్టీ లెజిస్లేటివ్ లీడర్‌గా విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ పార్టీ ప్రకటించింది.

మిగతా2లో...

## బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం

- అమిత్ షా, జెపి నడ్డాలకు పార్టీ బాధ్యతలు



**న్యూఢిల్లీ,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమ బెంగాల్, అసోంలో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో అక్కడ ప్రభుత్వాల ఏర్పాటుకు బిజెపి రంగం సిద్ధం చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుంది.

మిగతా2లో...

## ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా

# కల్పించాలి

- పోలవరంకు జాతీయ హోదా ఇచ్చి, తెలంగాణను విస్మరిస్తే ఎలా
- ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వక పోవడం వివక్షే
- ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం సరికాదు
- ప్రధాని మోడీకి భట్టి విక్రమార్క విజ్ఞప్తి

**రాజన్నసిరిసిల్ల,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటనను పురస్కరించుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో డిజైన్ చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తక్షణమే జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. సిరిసిల్లా జిల్లా గంబిరావుపేట గ్రామంలోని పంతులుగారి తోటలో బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటేడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి మంగళవారం డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ఒక ప్రధాన సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని నాటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని ఆయన గుర్తు చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం ప్రాజెక్టును

మిగతా2లో...



## దేశాభివృద్ధికి

# కీలక నిర్ణయాలు

● రూ. 1,52,702 కోట్ల నిధుల మంజూరు ● చెరుకు రైతుల కోసం లక్ష కోట్లు కేటాయింపు ● మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు ● సెమీకండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ● ఉన్నత న్యాయస్థానంలో మరో నలుగురు జడ్జిల పెంపు ● కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ,మే 5(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశాభివృద్ధిని పరుగులు పెట్టించే దిశగా కేంద్ర క్యాబినెట్ ఇవాళ సంచలన నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలకు ఆమోదం తెలుపుతూ దాదాపు రూ. 1,52,702 కోట్ల నిధులను మంజూరు చేసింది. మౌలిక సదుపాయాలు, వ్యవసాయం, సెమీకండక్టర్ రంగాలకు ఈ నిధులను కేటాయించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రం భారీ కేటాయింపులు చేసింది. చెరుకు రైతులకు తీపి కబురు అందించింది. 2026-27 సంవత్సరానికి గాను చెరుకు 'ఫెయిర్ అండ్ రెమ్యునరేటివ్ ప్రైస్' కోసం ఏకంగా రూ. 1 లక్ష కోట్లను కేటాయించింది. కాటన్ మిషన్.. పత్తి ఉత్పాదకతను పెంచేందుకు 'మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ' కింద రూ. 5,659 కోట్లు మంజూరు చేసింది. టెక్నాలజీ రంగంలో స్వయం సమృద్ధి

మిగతా2లో...



## బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు

# రాజకీయాలు

- కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు తొక్కి పెట్టారు
- వరంగల్ రైతుమేళా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

**హనుమకొండ,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్, బిజెపిలవి కుమ్మక్కు రాజకీయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. బిఆర్ఎస్‌తో కుమ్మక్కు కాకపోతే కాళేశ్వరంపై సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదన్నారు. మోడీకి దమ్ముంటే తెలంగాణకు

మిగతా2లో...

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ

# ఎందుకు చేయరు

- బిఆర్ఎస్‌తో బిజెపి కుమ్మక్కు రాజకీయాలకు నిదర్శనం
- కేంద్రమంత్రులు బండి, కిషన్ రెడ్డిలు సమాధానం చెప్పాలి
- టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్



**హైదరాబాద్,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతిపై సీబీఐ విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో సమాధానం చెప్పాలని తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈనెల 10వ తేదీన ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారని.. ఆ లోపు దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. మంగళవారం

మిగతా2లో...

## ప్రధాని పర్యటనలో భారీ భద్రత

**కట్టుదిట్టమైన భద్రతా చర్యలు: అధికారులతో సమీక్షలో సిఎస్ ఆదేశం**



**హైదరాబాద్,మే 5(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మే 10వ తెలంగాణలో పర్యటించనున్న నేపథ్యంలో భద్రతా పరంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు ఆదేశించారు. అలాగే

మిగతా2లో...

## ఉపరితల ద్రోణితో పిడుగులతో కూడిన

# వర్షాలు

## - తెలుగు రాష్ట్రాలకు వర్ష హెచ్చరిక



**విశాఖపట్టణం,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణశాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రాబోయే మూడు రోజుల పాటు పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. తెలంగాణ, రాయల సీమ, తమిళనాడు మీదుగా కొమోరిన్ ప్రాంతం వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితుల

మిగతా2లో...




## ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ

# వ్యూహాత్మక భాగస్వామి

- డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లోనూ గ్లోబల్ లీడర్
- ఎకోసిస్టమ్, ఇన్నోవేషన్, ఆర్అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ పైదృష్టి
- 'ఐటీపీ ఏరో - ఇండియా' ప్లాంట్‌కు మంత్రి శ్రీధర్ బాబు భూమిపూజ

**హైదరాబాద్,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణను ఒక వ్యూహాత్మక భాగస్వామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాష్ట్రాన్ని కేవలం విడిభాగాల తయారీకే పరిమితం చేయకుండా.... గ్లోబల్ ఏరోస్పేస్ ఆర్ అండ్ డీ హబ్‌గా మార్చేందుకు

మిగతా2లో...

## మక్కల కొనుగోళ్లలో

# కావాలనే జాప్యం

- రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం
- నేటిలోగా సమాధానం రాకపోతే ఆందోళన తీవ్రం
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన కెటిఆర్



# దేశాభివృద్ధికి కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

సాధించేందుకు సెమికండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు ప్రకటించింది. క్రిస్టల్ మ్యాట్రిక్స్ లిమిటెడ్.. సెమికండక్టర్ యూనిట్ ఏర్పాటు కోసం ఈ సంస్థకు రూ. 3,068 కోట్లు కేటాయించారు. సుచి సెమికాన్ ప్రైవేట్ లిమిటెడ్.. మరో యూనిట్ కోసం రూ. 868 కోట్లు మంజూరు చేశారు. రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసేందుకు మూడు కీలక మార్గాల్లో 3వ, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపారు. నగద - మథుర రైల్వే లైన్ నిర్మాణానికి రూ. 16,403 కోట్లు, గుంతకల్ - వాడి లైన్ నిర్మాణానికి రూ. 4,758 కోట్లు కేటాయించారు. ఇది తెలుగు రాష్ట్రాల ప్రయాణికులకు ఎంతో మేలు చేకూరుస్తుంది. బుర్హ్వాల్ - సీతాపూర్ రైల్వే లైన్‌కు రూ. 2,276 కోట్లు కేటాయించారు. వీటితోపాటు మరికొన్ని ఇతర కీలక నిర్ణయాలను కేంద్ర క్యాబినెట్ తీసుకుంది. ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్ కోసం రూ. 18,100 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. షిప్పింగ్ రంగం.. వడినర్‌లో ఓడల మరమ్మత్తుల సౌకర్యాల అభివృద్ధికి రూ. 1,570 కోట్లు కేటాయించారు. సుప్రీంకోర్టు బలోపేతం.. అత్యున్నత న్యాయస్థానం పనితీరును మరింత మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ఒక కీలక విధాన నిర్ణయాన్ని క్యాబినెట్ ఆమోదించింది. దీంతోపాటు, సుప్రీంకోర్టులో మరో నలుగురు న్యాయమూర్తులను పెంచడానికి కూడా కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో దేశ అత్యున్నత న్యాయస్థానంలో జడ్జిల సంఖ్య 33 నుంచి 37కు చేరుతుంది. ఈ భారీ కేటాయింపులు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, భారీగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తాయని కేంద్రం ఆశాభావం వ్యక్తం చేసింది.

# ఉపరితల ద్రోణితో పిడుగులతో కూడిన వర్షాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని అంచనా వేశారు. అదేవిధంగా తిరుపతి, చిత్తూరు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. పిడుగుపాటు ప్రమాదం ఉన్నందున ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద ఆశ్రయం తీసుకోకూడదని ప్రజలకు సూచించారు. క సోమవారం ప్రకాశం, పార్వతీపురం మన్యం, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు కురిశాయి. కొన్ని ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచి, పిడుగులు పడినట్లు సమాచారం. రాష్ట్రంలో ఒకవైపు వర్షాలు కురుస్తుండగా, మరోవైపు వేడి కూడా కొనసాగుతోంది. కృష్ణా జిల్లాలో 43.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదవగా, అనేక మండలాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. తెలంగాణలో కూడా అకాల వర్షాలు కొనసాగుతున్నాయి. సోమవారం పలు జిల్లాల్లో వడగళ్ల వాన కురిసి నష్టం కలిగించింది. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ తెలిపింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఇటీవల ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, మంచి ర్యాల జిల్లాల్లో గణనీయమైన వర్షపాతం నమోదైంది. కొన్నిచోట్ల 2 నుంచి 7 సెంటీమీటర్ల వరకు వర్షం పడినట్లు అధికారులు వెల్లడించారు. ఈ అకాల వర్షాల కారణంగా పంటలకు నష్టం కలగొచ్చని ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితిని గ మనిస్తూ రైతులకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తోంది.

# మక్కల కొనుగోళ్లలో కావాలనే జాప్యం

**జనగామ,మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో సుమారు 14 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండించారని, అయితే ఆ మేరకు కొనుగోలు ప్రణాళికలు రూపొందించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వం కేవలం 10 లక్షల టన్నుల పంటను మాత్రమే కొనుగోలు చేయాలని భావిస్తోందని, మిగతా పంటను నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. పంటను కొనుగోలు చేయకుండా ఆలస్యం చేయడం వల్ల వర్షాల కారణంగా పంట దెబ్బతింటుందని, దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. కేటీఆర్ వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికాయి. అనంతరం జనగామ మండలంలోని యశ్వంతపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కేటీఆర్ సందర్శించారు. అక్కడ రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలులో తీవ్ర జాప్యం జరుగుతోందని రైతులు కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. 15 నుంచి 20 రోజులుగా ధాన్యం కొనుగోలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన కేటీఆర్, మార్క్‌ఫెడ్ ఎండీ శ్రీనివాస్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడి, మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రూ.22,000 కోట్ల అప్పులు తీసుకువచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. సివిల్ సప్లై కార్పొరేషన్‌లో జరిగిన అక్రమాల కారణంగా అక్కడి నుంచి నిధులు రాకపోవడంతో, మార్క్‌ఫెడ్ నిధులను వాడుకుంటున్నారని చెప్పారు. తాను చెప్పిన లెక్కలు తప్పైతే ప్రభుత్వం రుజువు చేయాలని సవాల్ విసిరారు. రైతులను ఇలాగే ఇబ్బందులకు గురి చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని కేటీఆర్ హెచ్చరించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, రేపటి వరకు గడువు ఇస్తున్నామని తెలిపారు. లేకపోతే రైతుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

# ప్రధాని పర్యటనలో భారీ భద్రత

(మొదటి పేజీ తరువాయి)

తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడా పొరపాట్లు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్ల వివరాలను ఆయన సమీక్షించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో ప్రధానమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. దీంతో పాటు అదేరోజు బహిరంగసభలో పాల్గొననున్నారు. అందుకు అనుగుణంగా బ్లూ బుక్ ప్రకారం తగిన భద్రతా ఏర్పాట్లు, శాంతిభద్రతలు, ట్రాఫిక్, బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీసుశాఖకు ప్రధాన కార్యదర్శి సూచించారు. బేగంపేట్ విమానాశ్రయం, హెలిప్యాడ్‌లతో పాటు అన్ని వేదికల వద్ద తగినన్ని అగ్నిమాపక వాహనాలు ఏర్పాటు చేయాలని ఫైర్ సర్వీసెస్ శాఖ అధికారులను, అవసరమైన వైద్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేయాలని, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి కాన్వాయ్ పర్యటించే మార్గాలలో రోడ్లను పరిశీలించాలని ఏ వైన మరమ్మత్తులు ఉంటే యుద్ధప్రాతిపధికన పూర్తి చేయాలని పోలీసు, ఉఊఓఅ, రోడ్లూ భవణాల శాఖల అధికారులను ఆదేశించారు. ప్రధాని పర్యటించే అన్ని ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ప్రధానమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా చూడాలని సూచించారు. సమావేశంలో డీజీపీ సీవీ ఆనంద్, స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ , నవీన్ మిట్టల్, దానకిషోర్, వాణిప్రసాద్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి శిఖా గోయల్, ఇంటిలిజెన్స్ అడిషనల్ డిజి అనిల్ కుమార్, హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనర్లు విసి సజ్జనార్, రమేష్ , సుమతి, ్ఞ÷ర్ సర్వీసెస్ డీజీ, విక్రమ్ సింగ్ మన్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి, హైదరాబాద్ వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చేలోగా సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రైతుల పక్షపాత ప్రభుత్వం నడుస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.లక్ష రుణమాఫీ చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లు పట్టిందని విమర్శించారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా రైతులకు రూ.21వేల కోట్లు చెల్లించామని చెప్పారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా రైతు మేళా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరి అన్నారని, కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వరివేసిన రైతులకు మద్దతు ధర కల్పిస్తూ.. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. 'రైతులకు ఎకరానికి రూ.12వేల ఆర్థిక సాయంతోపాటు వ్యవసాయ పరికరాలు ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ మ్యాచింగ్ గ్రాంట్‌కు రూ.1200 కోట్లు చెల్లిస్తున్నాం. రైతును రాజు చేసే వరకు విశ్రమించబోము' అని పొంగులేటి అన్నారు.

# ఏరోస్పేస్ దిగ్గజాలకు తెలంగాణ వ్యూహాత్మక భాగస్వామి

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేస్తున్నామన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ హార్డ్ వేర్ పార్క్‌లో రూ.453 కోట్ల పెట్టుబడితో 10 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న 'ఐటీపీ ఏరో - ఇండియా' మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌కు ఆయన భూమి పూజ నిర్వహించారు.

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ఆనతికాలంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌లలో ఒకటిగా తెలంగాణను నిలిపామన్నారు. వరుసగా అయిదేళ్లు కేంద్రం నుంచి 'బెస్ట్ స్టేట్ ఫర్ ఏరోస్పేస్' అవార్డును అందుకోవడం రాష్ట్రంలోని పటిష్ఠమైన ఎకో సిస్టమ్‌కు నిదర్శనమన్నారు. బోయింగ్, జీఈ ఏవియేషన్, సాఫ్రాన్, లాక్హీడ్ మార్టిన్, టాటా వంటి గ్లోబల్ ఏరోస్పేస్ దిగ్గజాలు ఇప్పటికే మన దగ్గర కార్యకలాపాలు నిర్వహిస్తున్నా యన్నారు. తాజాగా... ఈ జాబితాలో స్పెయిన్ దిగ్గజ సంస్థ 'ఐటీపీ ఏరో' కూడా చేరడంతో 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమవుతుందన్నారు.

సంప్రదాయ తయారీ రంగంతో పాటు డ్రోన్ టెక్నాలజీ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ లాంటి నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీస్ లోనూ రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్‌గా నిలిపేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. అందుకు అవసరమైన... మౌలిక సదుపాయాల కల్పన, ఎకోసిస్టమ్ అభివృద్ధి, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, ఇండస్ట్రీ రెడీ వర్క్ ఫోర్స్ తయారీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

విమాన ఇంజిన్ల తయారీలో వినియోగించే అత్యంత కీలకమైన విడిభాగాలు ఈ 'ఐటీపీ ఏరో ? ఇండియా' నూతన మ్యానుఫ్యాక్చరింగ్ ప్లాంట్ లో ఉత్పత్తి అవుతాయన్నారు. వచ్చే ఏడాది నాటికి ఇక్కడ కార్యకలాపాలు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయన్నారు.

ప్రిసిషన్ ఇంజనీరింగ్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్, క్వాలిటీ కంట్రోల్ తదితర విభాగాల్లో ప్రాథమికంగా 350 మంది నిపుణులకు ఉపాధి లభిస్తుందని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 600కు పెరుగుతుందన్నారు.

ఐటీపీ గ్రూప్ సీఈవో ఈవా అజూలే, ఎండీ కార్లోస్ అల్జోలా, వైస్ ప్రెసిడెంట్(ఆపరేషన్స్) వాలెంటిన్ గొరోనో, ఐటీపీ ఇండియా ఎండీ సందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్, అసోంలలో ఓట్ చోరీ

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో జనాదేశాన్ని బీజేపీ చోరీచేసిందని ఆరోపించారు. ఇది కేవలం ఓ పార్టీ ఓటమి కాదని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కూనీ చేసే ప్రమాదకర పరిణామం అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. సంకుచిత రాజకీయ ప్రయోజనా లను పక్కనపెట్టి.. దేశ ప్రజాస్వామ్య పరిరక్షణపై అన్ని పార్టీలు దృష్టి సారించాలని రాహుల్ పిలుపునిచ్చారు. 'ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. దేశ అస్తిత్వానికి సంబంధించిన సమస్య' అని ఆయన పేర్కొన్నారు. విపక్ష పార్టీల మధ్య అనైక్యత పెరుగుతున్న నేపథ్యంలో.. అది బీజేపీకి వరంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్, అస్సాం రాష్ట్రాల్లో చోటుచేసుకున్న పరిణామాలు దేశ ప్రజాస్వామ్య వినాశనానికి సంకేతాలుగా పరిగణించాల్సిన అవసరం ఉందని రాహుల్ హెచ్చరించారు. విపక్షాలు పరస్పర విభేదాలను తగ్గించి, ప్రజాస్వామ్య రక్షణ కోసం ఒకే వేదికపైకి రావాలని సూచించారు. దేశ భవిష్యత్తు దృష్ట్యా రాజకీయ పార్టీలన్నీ బాధ్యతతో వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు.

# శాసనసభా పక్ష నేతగా విజయ్ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం జరిగిన పార్టీ సమావేశంలో విజయ్‌ను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటుపై కూడా చర్చించారు. ప్రభుత్వ ఏర్పాటుకు కొన్ని సీట్లు తక్కువగా ఉన్న అంశాన్ని నేతలు ప్రస్తావించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. రాజకీయపరంగా ఆత్మగౌరవం విషయంలో తమ పార్టీ రాజీపడబోదన్నారు. పొత్తు విషయంలోనూ తమ పార్టీ స్పష్టమైన వైఖరితో ఉందని ఆ పార్టీ నేతలు తెలిపారు. అధికారం చేపట్టేందుకు అవసరమైన మద్దతు కోసం తమ పార్టీ ఎవరినీ అడుక్కోబోదని తెలిపారు. ఇక, మెజారిటీ నిరూపించుకునేందుకు టీవీకే నేతలు గవర్నర్‌ను కలిసి 15 రోజుల సమయం కోరారు. 234 అసెంబ్లీ స్థానాలున్న తమిళనాడులో టీవీకే 108 సీట్లు సాధించి, అతిపెద్ద పార్టీగా మారింది. అధికారం చేపట్టాలంటే మరో 10 సీట్లు అవసరం. టీవీకేకు 35 శాతం ఓట్లు పోలయ్యాయి. మరోవైపు కాంగ్రెస్‌తో పొత్తు కోసం టీవీకే ప్రయత్నిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు కాంగ్రెస్‌తో రాయబారం నడుస్తోందని తెలుస్తోంది. విజయ్ తండ్రి చంద్రశేఖర్ కూడా కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గు చూపుతున్నారు. విజయ్ పార్టీ టీవీకే అధికారం చేపట్టాలంటే పొత్తు పెట్టుకోక తప్పని పరిస్థితి. విజయ్ ఎవరితో పొత్తువైపు మొగ్గు చూపుతారో తెలియాలి.

# బెంగాల్, అసోంలకు బిజెపి పరిశీలకుల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

బెంగాల్ సీఎం ఎవరూ అనేదానిపై ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించి కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షాను బీజేపీ అధిష్టానం నియమించింది . అలాగే, ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీని సహ పరిశీలకుడిగా నియమించింది. అమిత్ షా, మోహన్ చరణ్ ఆధ్వర్యంలో బెంగాల్‌లో బీజేపీ ఎమ్మెల్యేలు, అగ్రనేతలు సమావేశమవుతారు. బెంగాల్ బీజేపీ లెజిస్లేటివ్ నేతను ఎన్నుకుంటారు. ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకోవడం, కొత్త ప్రభుత్వ ఏర్పాటును షా, మోహన్ పర్యవేక్షిస్తారు. బెంగాల్‌లో ఈ నెల 9న కొత్త ప్రభుత్వం ఏర్పాటు కానుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ 207 సీట్లు గెలుచుకుంది. మరోవైపు అసోంకు సంబంధించి ప్రభుత్వ ఏర్పాటుకోసం కేంద్ర పరిశీలకుడిగా కేంద్ర మంత్రి, బీజేపీ మాజీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను బీజేపీ నియమించింది. నడ్డాతోపాటు సహపరిశీలకుడిగా హరియాణా సీఎం నయాబ్ సింగ్ సైని వ్యవహరిస్తారు. వీరు ఇద్దరూ అసోంలో బీజేపీ కూటమి ప్రభుత్వ ఏర్పాటు, లెజిస్లేటివ్ పార్టీ లీడర్ ఎన్నికను పర్యవేక్షిస్తారు. అసోంలో బీజేపీ కూటమి 82 సీట్లు గెలుచుకుంది. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ తొలిసారి అధికారం చేపట్టబోతుంది. దీంతో ముఖ్యమంత్రి అభ్యర్థి విషయంలో ఆసక్తి నెలకొంది. బీజేపీ అధిష్టానం ఎవరిని నియమిస్తుందో చూడాలి. ప్రస్తుతానికి సువేందు అధికారి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అసోంలో ఇప్పటికే బీజేపీ నుంచి సీఎంగా ఉన్న హిమంత బిశ్వ శర్మ అదే పదవిలో కొనసాగుతారు.

# ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినప్పటికీ, తెలంగాణలో ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా ఆ హోదా కల్పించకపోవడం తెలంగాణ రాష్ట్రం పట్ల చూపుతున్న వివక్షతకు నిదర్శనమన్నారు. తెలంగాణలో రైతులు పండించే ప్రతి పంటను కేంద్రం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం తీసుకోకుండా కొర్రీలు పెట్టడం, నిధుల విడుదలలో జాప్యం చేయడం రైతుల్ని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు. కేవలం కొన్ని పంటలకే మద్దతు ధర ప్రకటించి మిగిలిన వాటి విషయంలో కేంద్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని, రాష్ట్రం సేకరించిన ప్రతి గింజను కేంద్రమే సేకరించి సకాలంలో నిధులు విడుదల చేయాలని కోరారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం బహుళార్థక సాధక ప్రాజెక్టులను నిర్మించి, వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రైతులకు ఆనేక రకాల ప్రోత్సహకాలు అందించి రైతులకు అండగా నిలబడిందన్నారు.కేవలం వరి మీదనే ఆధారపడకుండా ఉద్యానవన పంటలు, చిరుధాన్యాలు, ఆయిల్ పామ్ వంటి లాభదాయకమైన పంటల వైపు రైతులు దృష్టి సారించిన ప్పుడే ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. వీటి సాగు వల్ల రైతులకు ఆదాయం పెరగడమే కాకుండా సమాజానికి పోషక విలువలతో కూడిన ఆహారం అందించిన వారవుతారని చెప్పారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, పండించిన ప్రతి గింజకూ కనీస మద్దతు ధర (ఓ÷ూఖ) కల్పించేందుకు కృతనిశ్చయంతో ఉందని. మద్దతు ధర ప్రకటించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన వ్యవస్థను ఏర్పుట చేసిందన్నారు. పాత పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక సాగు పద్ధతులను అవలంబించడం ద్వారానే వ్యవసాయం పండుగలా మారుతుందని, ఈ మార్పులో రైతులందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# కాళేశ్వరంపై సిబిఐ విచారణ ఎందుకు చేయరు

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్ గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విలేకర్లతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు విషయం లో సీబీఐ దర్యాప్తుపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. దీనిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి అనే ఫీలింగే రావటం లేదని చెప్పారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. వేల కోట్ల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. అలాగే రూ. వేల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయిందని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ అవినీతిపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ పలుమార్లు ఆరోపణలు చేశారని.. అలాగే సీబీఐ విచారణను కోరారని గుర్తు చేశారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెట్టి 8 నెలల క్రితం ఈ కేసును సీబీఐకు బదిలీ చేశామని పేర్కొన్నారు.

బండి సంజయ్.. చేతిలోని తుపాకీ కాల్చకుండా కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే లాభం ఏమిటి? అంటూ టీపీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ లోపాయికారీ ఒప్పందంలో ఉండి ఈ దర్యాప్తునకు అడ్డుపడు తున్నారని మండిపడ్డారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మద్దతు లేకుండానే బీజేపీకి ఓట్లు పడ్డాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎంపీ సీట్లకి కృతజ్ఞతగా 8 నెలలుగా జరగాల్సిన సీబీఐ దర్యాప్తును అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ కేసు విచారణ ఆలస్యం ఎందుకు అవుతుందో కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. బెంగాల్‌లో ఓటు చోరీ జరిగిందని ఆరోపించారు. తెలంగాణలో కూడా అదే పరిస్థితి జరగొచ్చు అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు హక్కు కాపాడుకోవాలంటూ తెలంగాణ పౌరులకు ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.

అయినా తెలంగాణలో అలాంటి ఆటలు సాగవు అని పేర్కొన్నారు. సర్ పేరిట ఓట్లు దొంగలించడం హేయమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

**ఉద్యానవన ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు**





**ములుగు ప్రతినిధి మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతులకు ఆయిల్ ఫామ్ పంట తో అధిక లాభాలు చేకూరే అవకాశం ఉందని, ఉద్యానవన, ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు ఆసక్తి చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉద్యానవన శాఖ అధికారి డి. సంజీవరావు అధ్యక్షతన మంగళవారం ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరుగుదల, ప్రత్యామ్నాయ పంటల సాగు పై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరై,రాష్ట్ర గేయాలపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ రైతులు సేద్యం చేసే పంటల డిమాండ్ సప్లై లపై ధర నిర్ణయం అవుతుందని, మార్కెట్లో డిమాండ్ కలిగిన పంటలను సాగు చేయడం ద్వారా మెరుగైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు నిత్యవసర సరుకుగా ఉన్న వంట నూనె నిల్వలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, ఆయిల్ పంటకు మంచి డిమాండ్ ఉందని రైతులు ఆయిల్ ఫామ్ పంటపై ఆసక్తి కనబరుస్తూ ఇతర రైతులకు కూడా దాని ప్రయోజనాలను తెలియజేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు లో అంతర్గత పంటలను కూడా సేద్యం చేసుకోవచ్చని దీని ద్వారా రైతులు రెండు పంటల ద్వారా ఆదాయం లభించే అవకాశం ఉంటుందని, ఒకసారి ఆయిల్ ఫామ్ సాగుబడి చేస్తే 30 సంవత్సరాల వరకు నిరంతర పంట దిగుబడితో ఆదాయం సమకూరుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలపై ప్రభుత్వం సబ్సిడీ కూడా అందించి రైతులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ముందుగా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా 1,069 మంది రైతుకు 3,562.40 ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని, ఒక ఎకరాకు ప్రభుత్వం వివిధ అంశాలలో 50 వేల



రూపాయల వరకు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ఉద్యానవన పంటలకు కూడా సబ్సిడీ అందిస్తుందని రైతులు పంట మార్పిడికి అంతర్గత పంటలు ఉద్యానవన పంటలపై జిల్లా రైతులు ఆసక్తి కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, ఆత్మ కమిటీ చైర్మన్ చైర్మన్ రవీందర్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొల్లెపల్లి రాజేందర్, జిల్లా మత్స్యశాఖ అధికారి సాల్మన్ రాజు, డిసిఓ రామ్మోహన్, కె ఎన్ బయోసైన్స్ కంపెనీ యం డి సుధా రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో సమగ్ర సమీక్ష సమావేశం

**పెండింగ్ అంశాలపై దృష్టి పెట్టాలని**

**సబ్-కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశాలు**

**ప్రజలకు పారదర్శక, సమర్థవంత సేవలు అందించాలని స్పష్టం**




**తల్లాడ, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తహసీల్దార్ కార్యాలయంలో సబ్-కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ స్లాట్లు, భూభారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తుల పురోగతి, మీ సేవా సర్టిఫికెట్ల జారీ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలను సమీక్షించారు. అదనంగా ఎన్నికల క్లెయిమ్స్, ప్రభుత్వ భూముల ఆక్రమణల నివారణ, పీపీసీ కేంద్రాల ప్రస్తుత పరిస్థితులపై కూడా అధికారులు నివేదికలు సమర్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం పెంచుకుని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా అధికారులు తమ పనితీరును మెరుగుపరచాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని హెచ్చరించారు. ప్రభుత్వ విధానాలు, లక్ష్యాలను సాధించడంలో అధికారులు కట్టుబడి పని చేయాలని, సేవా దృక్పథంతో ముందుకు సాగాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ కరుణాకర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మోదీ సభకు విస్తృత ప్రచారం: వాల్ రైటింగ్‌తో పిలుపునిచ్చిన బండి సంజయ్

**- ఈనెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో భారీ సభ.**

**- జన సమీకరణపై పార్టీ నేతలతో సమీక్ష సమావేశం...**








**కరీంనగర్,మే05(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 10న హైదరాబాద్‌కు రానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయడానికి బీజేపీ నాయకత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఈ క్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా వాల్ రైటింగ్ ద్వారా ప్రజలకు సభ సమాచారం అందిస్తూ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కరీంనగర్ చైతన్యపురిలోని తన నివాసం వద్ద స్వయంగా గోడపై రాసి సభకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ప్రతి నాయకుడు, కార్యకర్త తమ పరిధిలో సభ తేదీ, సమయం, వేదిక వివరాలను ప్రజలకు చేరేలా వాల్ రైటింగ్‌తో పాటు సోషల్ మీడియా, స్థానిక ప్రచార మార్గాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి భారీగా ప్రజలను సమీకరించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బండి సంజయ్‌తో పాటు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, ఇతర కీలక నేతలు పాల్గొన్నారు. సభ విజయవంతానికి అవసరమైన ఏర్పాట్లు, జన సమీకరణ, ప్రచార వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ప్రధానమంత్రి మోదీ రాష్ట్రానికి రావడం విశేషమని, ఈ సభను చారిత్రాత్మకంగా నిలపాలని పిలుపునిచ్చారు. సభకు వచ్చే ప్రజలకు రవాణా, తాగునీరు, ఇతర అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా నాయకత్వానికి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో పాల్గొనడం ద్వారా పార్టీ బలం చాటాలని పిలుపునిచ్చారు.

# కలెక్టరేట్ కార్యాలయంలో ఆన్‌లైన్ ద్వారా జనగణనను స్వీయ నమోదు చేసుకున్న అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి.




**ములుగు ప్రతినిధి మే 5(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 26న జిల్లా వ్యాప్తంగా జనగణన స్వీయ గణన డిజిటల్ నమోదు కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా మంగళవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి. కలెక్టరేట్ కార్యాలయంలో స్వీయ గణన ప్రక్రియను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు స్వీయ గణనలో తమ వివరాలు నమోదు చేసుకోవడం వల్ల సమయం ఆదా అవుతుందని అన్నారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ కొరకు https://se.census.gov.in లింక్ ఓపెన్ చేసి మొబైల్ నంబర్ నమోదు చేయాలని, ఓటిపి నమోదు చేసి జిల్లా, పట్టణం, గ్రామం, పిన్ కోడ్ నమోదు చేయాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా స్వీయ గణనలో ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో మే 10వ తేదీ వరకు స్వీయ గణన జరుగుతుందని తదుపరి మే 11వ తేదీ నుండి ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారని, ఎన్యూమరేటర్లుకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసిన సమయంలో వచ్చిన ఐడి నంబర్ తెలియచేయాలని సూచించారు. సెల్ఫ్ ఎన్యూమ రేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఐడి నంబర్‌ను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని తెలిపారు. జిల్లా ప్రజలు అందరూ జనగణన కార్యక్రమంలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ ప్రకాశ్, ఎస్ఓ లాల్ నాయక్ పాల్గొన్నారు.

# స్మశాన వాటికలో బోర్ మరమత్తులు



**ములుగు ప్రతినిధి మే 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు మున్సిపాలిటీలోని బండారుపల్లి 12వ వార్డు స్మశాన వాటిక బోరు మరమ్మతుకు మున్సిపల్ కౌన్సిలర్స్ చోరువాతీసుకున్నారు గత కొంతకాలంగా 12వ వార్డు లో గల స్మశాన వాటికలో బోరు బావి పని చేయకపోవడంతో అంత్యక్రియలకు వచ్చే ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని గుర్తించిన స్థానిక నేతలు మరియు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించారు. ములుగు మున్సిపాలిటీకి చెందిన టెక్నికల్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టి, మోటార్ మరియు ఇతర సాంకేతిక లోపాలను సరిదిద్ది బోరును పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మరియు మున్సిపల్ సిబ్బంది ప్రత్యక్షంగా పర్యవేక్షించి పనులు విజయవంతంగా పూర్తయ్యేలా చూశారు. ప్రజల అవసరాలను తీర్చడమే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. అత్యవసరమైన స్మశాన వాటికలో నీటి సౌకర్యం మళ్లీ అందుబాటులోకి రావడంతో వార్డు ప్రజలు మున్సిపల్ యంత్రాంగానికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు

# తహసిల్దార్ కార్యాలయంలో వారి ధాన్యము కొనుగోలు కేంద్రాల గురించి సమావేశం



**గంగాధర మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈ రోజు వరి దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లతో తహసీల్దార్ కార్యాలయములో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి సమావేశములో రైతులు పండించి వరి దాన్యము కొనుగోలు విషయములో ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి కొనుగోళు జరపవలసినదిగా అలాగే రైతులకు కలిగించే కనీస అవసరాలైన తాగు నీరు, నీడ,టార్పాలిన్, ప్రభుత్వ మద్దత్తు ధర తెలిపే బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అలాగే కొనుగోళ్లు ఎప్పటికప్పుడు జరపాలని రైతు వరుస క్రమంలో తూకం జరపాలని, సెంటర్ నిర్వాహకులు రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, కొనుగోళ్లు జరిపిన దాన్యాన్ని వెంట వెంటనే లారీలలో తరలించాలని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకరావాలని సాధ్యమైన మేరకు కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం, అశ్రద్ధ వహించారాదనీ ఎప్పటికప్పుడు వివారాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని తహసీల్దార్ అంబటి రజిత మేడం సూచించడం జరిగినది, ఇట్టి సమావేశములో డిప్యూటీ తహసీల్దార్ కళావతి, ఐకేపీ ఏపీఎం కుమార్, ఆర్ ఐ లు సంతోష్ కుమార్ , రజనీకాంత్ రెడ్డి, పిఎసిఎస్ సీఈఓ లు, ఐకేపీ, పిఎసిఎస్ సెంటర్ ఇంచార్జి లు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

**• సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులునల్లు సుధాకర్ రెడ్డి**



**కురవి మే05(పి.సి.డబ్ల్యూ న్యూస్):** కార్మిక పక్షపాతి కమ్యూనిస్టుల అండతోనే కార్మికుల హక్కులు కాపాడబడుతాయనీ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. మేడే వారోత్సవాలలో భాగంగా అయ్యగారి పల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి బోల్లు వెంకన్న అరుణ పతాకాన్ని ఆవిష్కరించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దేశ సంపద కారుచౌకగా కట్టబెడుతూ, కార్మిక హక్కులను కాలరాస్తున్నదని, మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక శక్తి కార్మిక హక్కుల పరిరక్షణ కోసం సంఘటిత ఉద్యమాలకు సమర శంఖం పూరించాలని కోరారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వాల ఎన్నికల హామీలు అమలు చేయాలని, ప్రజా సమస్యలే ఎజెండా గా ప్రజా ఉద్యమాలు కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారుఈ సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సమ్మయ్య, తురక రమేష్, గజ్జి చంద్రయ్య, నర్సింగం గురువయ్య, కందుల యాకయ్య, జిన్నీ సూర్యనారాయణ, తడబోయిన యాకన్న, కన్నే వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోలు సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**• రైతులకు న్యాయం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలేపు రామారావు వినతి**

**• కొనుగోలు రవాణా ప్రక్రియ వేగవంతం చేయాలని సబ్ కలెక్టర్‌కు అభ్యర్థన**





**కల్లూరు, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో యాసంగి పంట నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రవాణా చేయడానికి లారీలను అందుబాటులో ఉంచాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలేపు రామారావు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలులో ఆలస్యం జరుగుతోందని, దీంతో వారికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు సకాలంలో దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం నిల్వలు ఎక్కువ కాలం ఉండడం వల్ల నాణ్యత దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జనుగు శ్రీనివాసరావు, సిపిఎం మండల అధ్యక్షుడు మాదల వెంకటేశ్వరరావు, చింతలపాటి చెన్నారావు, తదితరులు పాల్గొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు చేసి, రవాణా దిగుమతి ప్రక్రియను వేగవంతం చేయాలని సబ్-కలెక్టర్‌ను కోరుతూ వినతి పత్రం అందజేశారు.

## హోంగార్డ్ కుటుంబానికి 30 లక్షల ఆర్థిక సహాయం



**నిర్మల్ రూరల్, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిర్మల్ జిల్లా బాసర పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న హోం గార్డ్ వెంకటరమణ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఈయనకు ప్రమాద బీమా పథకం కింద 30 లక్షల చెక్కును జిల్లా ఎస్పీ జానకి షర్మిల వెంకటరమణ కుటుంబ సభ్యులకు అందజేశారు .విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది సంక్షేమశీ పట్ల పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలియజేశారు .ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎస్పీ జానకి షర్మిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారినీ దర్శించుకున్న బిజెపి నాయకులు మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**మహబూబాబాద్ జిల్లా కురవి మే 05(పి.సి.డబ్ల్యూ న్యూస్) :** మండలకేంద్రంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామివారి ఆలయాన్ని సందర్శించిన బిజేపి నాయకులు, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు. ఆలయ పూజారులు ఎంపీ రఘు నందన్ రావుకి ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.వారి వెంట బిజేపి నాయకులు ఇందు భారతి, ఎస్వీ నాగరాజు, మహేష్ గౌడ్, రమేష్ పాల్గొన్నారు.

## పిఏసిఎస్ డైరెక్టర్‌ను పరామర్శ



**గంగాధర మే 5(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు గంగాధర పిఏసిఎస్ డైరెక్టర్ అముదాల రమణారెడ్డి రోడ్డు ప్రమాదం లో గాయపడగా పిఏసిఎస్ చైర్మన్ దూలం బాలగౌడ్ మంగళవారం పరామర్శించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. అయన వెంట మాజీ ఎంపిటిసి మహేశుని ఈశ్వరయ్య, డైరెక్టర్లు బెజ్జంకి కళ్యాణ్, ఆకుల అంజయ్య, బాబు మల్లేశం, జారతి సత్తయ్య, పొన్నం రాములు తదితరులు ఉన్నారు.

## డీజీపీ సివి ఆనంద్ ఐపీఎస్‌కు అభినందన సత్కారం



**హైదరాబాద్, మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర డీజీపీగా సి.వి.ఆనంద్ ఐపిఎస్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బర్కత్ పుర ప్రాంతానికి చెందిన సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సికింద్రాబాద్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్ నేతృత్వంలో మంగళవారం ప్రతినిధులు కలిసి అభినందించి ఘనంగా సత్కరించారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో ప్రజలకు అవగాహన కల్పించడంలో పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు కృషి చేయాలని సివి ఆనంద్ సూచించారు. సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సికింద్రాబాద్ జోన్ ప్రెసిడెంట్ ఎస్. నారాయణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్, ఎం. చంద్రశేఖర్ ఫరీదుద్దీన్ యూనస్, డాక్టర్ యూసుఫ్ హమీదీ, అబ్దుల్ ఖాదర్, సయ్యద్ ఖలీద్ షా చిస్తీ, నయీం, వినీత్, శ్రీమతి లత, శ్రీమతి బసంతి కౌర్, గుర్లీన్ సింగ్ మింటు, మెట్టుగూడ వెంకటేష్, సుజాత్ భాయ్, మల్లం రమేష్, పి.వి.డి. ప్రసాద్, మున్నా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత వాతావరణ మార్పుల దృశ్య రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ఉండాలి

**● ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి ● రైతుల సౌకర్యార్థం కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాట్లు 7995050789 ● మరిపెడ, దంతాలపల్లి, తొర్రూరు, పెద్దవంగర మండలా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణపై విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్**



**మహబూబాబాద్ జిల్లా, మే 05(పి.సి.డబ్ల్యూ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, మెప్మా, తదితర శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, టార్పాలిన్స్, గన్ని సంచులు, మ్యాచ్చర్ మిషన్లు, ప్యాడి క్లీనర్స్, రవాణా చేయుటకు వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని, అన్ని శాఖల సమన్వయంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులను కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు.ప్రభుత్వ సూచనలు,జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, గారి ఆదేశాల మేరకు మంగళవారం మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం, తండ ధర్మారం, అబ్బాయిపాలెం, హేమ దుర్గా రైస్ మిల్లును, దంతాలపల్లి మండలం బిరి శెట్టి గూడెం, పెద్ద వంగర మండలం చిట్యాల గ్రామాలలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వ సూచనల మేరకు ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, అందుకు సంబంధించి రైతు వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా పడే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రస్తుత వాతావరణం మార్పుల చేర్పుల నేపథ్యంలో కేంద్రాల వద్ద నిలువ ఉన్న ధాన్యం వర్షంలో తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని వాతావరణ మార్పుల వివరాలను రైతులకు ఎప్పటికప్పుడు అందిస్తూ ఉండాలని తెలిపారు, లారీ కాంట్రాక్టర్స్, హమాలీలు,రవాణా చేయు సందర్భంలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు,ఎక్కడైనా కేంద్రాల నిర్వహణపై అవకతవకలు, అక్రమాలు జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు, రైతుల సౌకర్యార్థం ధాన్యం కేంద్రాల నిర్వహణ రవాణా తదితర సందర్భాలలో ఏదైనా సమస్యలు ఏర్పడితే వెంటనే కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్ 7995050789 కు సమాచారం అందించాలని కోరారు.అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రమేష్, సివిల్ సప్లై మేనేజర్ నరసింహారావు తహసీల్దారులు కృష్ణవేణి, శ్రీనివాస్, వినోద్, సునీల్ రెడ్డి, సెంటర్ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

# 'యశోద'లో చికిత్స మహిళకు పునర్జన్మ..!

**మృత్యువు వాకిట నిలిచి గెలిచింది**

**యశోద ఆసుపత్రి మలక్ పేట, మూత్రపిండ వ్యాధుల ప్రముఖ వైద్యులు డాక్టర్ చేతన్ వీరమనేని**

**సెప్టిక్ షాక్, కిడ్నీ వైఫల్యం నుంచి సంపూర్ణ కోలుకున్న రోగి**

**అత్యాధునిక సాంకేతికత, వైద్యుల అంకితభావంతో సాధ్యమైన అద్భుతం**



**ఖమ్మం ప్రతినిధి, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జీవితం ఒక్కోసారి ఊహించని మలుపులు తిరుగుతుంది. ఆరోగ్యంగా ఉన్న మనిషిని ఒక్కసారిగా అనారోగ్యం చుట్టుముట్టి మృత్యువు అంచులకు తీసుకెళ్తుంది. సరిగ్గా ఖమ్మం జిల్లాకు చెందిన ఓ 51 ఏళ్ల మహిళ విషయంలో ఇదే జరిగింది. తీవ్రమైన న్యూమోనియాతో మొదలైన ఇబ్బంది, సెప్టిక్ షాక్‌గా మారి కిడ్నీలు దెబ్బతినే వరకు (మల్టీ ఆర్గన్ డిస్‌ఫంక్షన్) వెళ్ళింది. శ్వాస తీసుకోవడం భారమై, శరీరమంతా విషతుల్యాలతో నిండిపోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళకు మలక్‌పేట్ యశోద సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు కొత్త జీవితాన్ని ప్రసాదించారని యశోద ఆసుపత్రి మలక్ పేట, మూత్రపిండ వ్యాధుల ప్రముఖ వైద్యులు డాక్టర్ చేతన్ వీరమనేని అన్నారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మలక్పేట యశోద ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ చేతన్ వీరమనేని మాట్లాడుతూ.... డాక్టర్ చెతన్ వీరమనేని నేతృత్వంలోని నెఫ్రాలజీ, పుల్మనాలజీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్ విభాగాల నిపుణులు ఒక బృందంగా ఏర్పడి ఆ రోగిని కాపాడేందుకు అహర్నిశలు శ్రమించామన్నారు. ఆమె రక్తంలోని ఇన్ఫెక్షన్లను తొలగించడానికి అత్యంత అధునాతనమైన సి.ఆర్.ఆర్.టి (ఓక్ సిరీస్ ఫిల్టర్‌తో) స్లెడ్ డయాలిసిస్ విధానాలను ఉపయోగించారు. న్యూమోనియాను అరికట్టడానికి ప్రత్యేక యాంటీబయోటిక్స్, గుండె పనితీరును మెరుగుపరిచే చికిత్సలు అందించామన్నారు. సాధారణంగా ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కోలుకోవడం కష్టమని భావిస్తారు. కానీ, యశోద ఆసుపత్రిలోని అత్యాధునిక ఐసీయూ సదుపాయాలు, వైద్యుల అంకితభావం వల్ల ఆమె ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారన్నారు. ప్రస్తుతం ఆమె తన కుటుంబంతో కలిసి ఎంతో ఉత్సాహంగా, ఆరోగ్యకరమైన జీవనాన్ని గడుపుతూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. 'సెప్సిస్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో సమయానికి స్పందించడం చాలా ముఖ్యం అన్నారు. మా దగ్గర ఉన్న హై-ఎండ్ డయాలిసిస్ యంత్రాలు, నిపుణులైన బృందం వల్లే ఈ అసాధ్యమైన విజయం సాధ్యమైంది" అని ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర పేర్కొన్నారు. సంక్లిష్ట కిడ్నీ వ్యాధులకు భరోసా ఇచ్చే చికిత్స అందించడంలో యశోద ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడిన ఖమ్మం శ్రీనివాస్ నగర్ కు చెందిన మహిళా, యశోద ఆసుపత్రి వాసు కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్థికరాజకీయ బలం లేకుండా సంఘ అభివృద్ధి అసాధ్యం- నరసింహ రాజు

**భట్రాజు సంఘ అభివృద్ధికి యువతే కీలకం: నరసింహ రాజు పిలుపు**

**ఆర్థిక & రాజకీయ శక్తితోనే సంఘం బలోపేతం సాధ్యం**

**ప్రతి సభ్యుడికి గౌరవం సంఘ ఐక్యతే ప్రధాన బలం**

**సంఘ సమావేశాల్లో చురుకైన పాల్గొనాలని నాయకుల విజ్ఞప్తి**

**జొన్నలగడ్డ మూర్తి రాజు, ఓంకారం కీర్తి సంతోష్ రాజ్‌కు ఘన సన్మానం నాయకత్వానికి గుర్తింపు**





**హైదరాబాద్ మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** భట్రాజు సంఘ అభివృద్ధి కోసం యువత ముందుకు రావాలని భట్రాజు సంఘం యువజన పూర్వ రాష్ట్ర అధ్యక్షులు నరసింహ రాజు పిలుపునిచ్చారు. సమాజంలో మార్పు తీసుకురావడంలో యువత పాత్ర అత్యంత కీలకమని, వారు రాజకీయంగా మరియు ఆర్థికంగా ఎదిగినప్పుడే సంఘం బలపడుతుందని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుత కాలంలో సంఘాల అభివృద్ధి కేవలం మాటల్లో కాకుండా, కార్యాచరణలో ప్రతిఫలించాలి అని ఆయన పేర్కొన్నారు. యువత తమ ప్రతిభను సమాజ సేవకు వినియోగించి, సంఘాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. అలాగే విద్య, ఉపాధి, వ్యాపారం వంటి రంగాల్లో ఎదుగుదల సాధించడం ద్వారా సంఘానికి బలమైన ఆధారం కల్పించవచ్చని అన్నారు.సంఘంలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం ఉండేలా నాయకత్వం వ్యవహరించాలనే అంశాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఒకటిగా పనిచేస్తేనే సంఘం అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. పరస్పర గౌరవం, ఐక్యత, నిబద్ధతఈ మూడు విలువలతోనే సంఘం బలపడుతుందని ఆయన అన్నారు.ఇక సంఘ కార్యక్రమాలు మరింత ప్రభావవంతంగా ఉండాలంటే సభ్యులంతా సమావేశాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశాలు కేవలం చర్చలకే పరిమితం కాకుండా, నిర్ణయాలు తీసుకునే వేదికగా మారాలని, వాటి ద్వారా సంఘ అభివృద్ధికి దిశానిర్దేశం జరగాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా హైదరాబాద్ వన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ మూర్తి రాజు, భట్రాజు సంఘం రాష్ట్ర నాయకులు ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ ను ఘనంగా సన్మానించారు. సంఘానికి ఆయన అందించిన సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వం సంఘానికి మరింత బలాన్ని చేకూరుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.సంఘ అభివృద్ధి కోసం ప్రతి సభ్యుడు బాధ్యతగా ముందుకు రావాలని, వ్యక్తిగత విజయాన్ని సామూహిక అభివృద్ధిగా మార్చుకోవాలని కీర్తి సంతోష్ రాజ్ పిలుపునిచ్చారు. యువత, పెద్దలు, నాయకులు అందరూ కలిసికట్టుగా కృషి చేస్తే భట్రాజు సంఘం మరింత ఉన్నత స్థానాన్ని సాధించగలదని విశ్వాసం వ్యక్తం చేశారు.



# శాంతినగర్‌కు ఆదర్శ సేవా దీపం

● అవసరంలో ఉన్నవారికి అండగా ● మాజీ వార్డు సభ్యులు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు





**కల్లూరు, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మున్సిపాలిటీ పరిధిలో శాంతినగర్ ప్రాంతంలో సేవా భావానికి ప్రతీకగా నిలిచిన మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు (నెంబర్ వెంకట్) మరోసారి తన దాతృత్వము చాటుకున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శాంతినగర్ కు చెందిన కొలేటి వెంకట కృష్ణ పరిస్థితి తెలుసుకొని, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం ఉన్నప్పటికీ ప్రయాణ ఖర్చులు లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసింది. ఈ క్లిష్ట సమయంలో వెంటనే స్పందించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అనుచరుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు (నెంబర్ వెంకట్) రూ.5 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించి తన సహృదయతను ప్రదర్శించారు. తాను ఎల్లప్పుడూ మాట సహాయమైన, ఆర్థిక సహాయమైన మంచి మనసుతో ప్రజల కష్టాల్లో ముందుండే వ్యక్తిగా పేరొందిన ఆయన, ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు నేనున్నాను అంటూ అండగా నిలబడటం తన స్వభావంగా మార్చుకున్నారు. ఆర్థికంగా పెద్ద స్థాయిలో లేకపోయినా, తనకు ఉన్న దానిలోనే ఇతరులకు సహాయం చేయాలనే మహత్తర గుణం ఆయనను ప్రత్యేక వ్యక్తిగా నిలబెడుతోంది. గత 15 సంవత్సరాలుగా కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా సేవలు అందిస్తూ సండ్ర అనుచరుడుగా ప్రజల మన్ననలు పొందారు. ప్రజా సేవను ధర్మంగా భావించే కొత్తపల్లి వెంకటేశ్వర్లు రాజకీయాలకు అతీతంగా మానవత్వాన్ని ప్రాముఖ్యంగా తీసుకుంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అవసరమైన సమయంలో సహాయం చేయడం ద్వారా ఎన్నో కుటుంబాలకు ఆశాకిరణంగా నిలిచారు. శాంతినగర్ ప్రజలు ఆయన సేవా స్ఫూర్తిని ప్రశంసిస్తూ, ఇలాంటి నాయకులు సమాజానికి ఎంతో అవసరమని అభిప్రాయపడుతున్నారు.కొత్తపల్లి వెంకటేశ్వర్లు చూపుతున్న సేవా మార్గం యువతకు ప్రేరణగా నిలవాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

# హిందూ ఐక్యతతో ధర్మ పరిరక్షణకు కృషి చేయాలి: సురేష్ ఆత్మరామ్ గురూజీ...

**గంగాధర మండలం,(పీసీడబ్ల్యూ న్యూస్):** హిందూ సమాజం ఐక్యంగా నిలిచి ధర్మ పరిరక్షణకు ముందుకు సాగాలని ఆధ్యాత్మిక గురువు సురేష్ ఆత్మరామ్ గురూజీ పిలుపునిచ్చారు. గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.హిందుత్వం మానవాళి శ్రేయస్సుకు దోహదపడేదని పేర్కొన్న గురూజీ, మతం మరియు ధర్మం మధ్య తేడాను గుర్తించి, సనాతన సంప్రదాయాలను ఆచరించడం అవసరమని సూచించారు. సమాజంలో మార్పు కుటుంబ స్థాయి నుంచే ప్రారంభమవుతుందని, ముఖ్యంగా మహిళలు ఈ మార్పులో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. దేవాలయాలను బలోపేతం చేయడం, కుల వివక్షను తొలగించి హిందువులు సమైక్యంగా జీవించడం అవసరమని ఆయన అన్నారు.ఆర్ఎస్ఎస్ జిల్లా విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ మాట్లాడుతూ, హిందూ సంఘటన లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ స్థాపించబడిందని





చెప్పారు. సమాజంలో స్వాభిమానం, దేశభక్తి, సేవాభావం పెంపొందించాలని సూచించారు. పంచ్ పరివర్తన సూత్రం ద్వారా కుటుంబాలలో మార్పు తీసుకురావాలని, కుటుంబ విలువలు, సామాజిక సమరసత, స్వదేశీ భావన, పర్యావరణ పరిరక్షణ, పౌర బాధ్యతలను పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.మహిళా వక్త గుత్తుకొండ రామాదేవి మాట్లాడుతూ, మహిళలు సంస్కృతి సంప్రదాయాలను కాపాడటంలో ముందుండాలని, బాలబాలికల్లో దేశభక్తి భావం పెంపొందించాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా పూజారులు నిర్వహించిన హోమంలో భక్తులు పాల్గొన్నారు. ముందుగా వివిధ గ్రామాల నుండి వచ్చి న హిందూ భక్తులు కోలాటాలతో ఊరేగింపుగా ర్యాలీ నిర్వహించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవహా గుత్తికొండ రాజశేఖర్, రామడుగు ఖండ కార్యవహా ప్రవీణ్, లింగాచారి, సమితి కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులు రిమాండ్‌కు తరలింపు

## అదుపులోకి తీసుకున్న వియం బంజర పోలీసులు కల్లూరు ఏసీపీ

**పెనుబల్లి, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని కొందరు వ్యక్తులు ఆసరాగా తీసుకొని అక్రమంగా తెలంగాణ రాష్ట్రానికి తరలించి అధిక ధరలకు విక్రయిస్తూ ధనార్జనే లక్ష్యంగా వ్యవస్థీకృత నేరాలు పాల్పడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న ముగ్గురు నిందుతులను అదుపులోకి తీసుకోని రిమాండ్ కు తరలించినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. గత నెల 25 న వియం బంజర ఎస్సై వెంకటేష్ తన సిబ్బంది కలిసి వియం బంజర రింగ్



సెంటర్ నందు వాహనాలు తనిఖీ చేస్తుండగా తిరువూరు వైపు నుండి వస్తున్న ఒక టిప్పర్ లారీ నెంబర్ AP39WB0396 ను గమనించి తనఖీ చేసి ఇసుకలోడును గుర్తించి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణా మూలాలపై దృష్టి పెట్టి పరారీ లో వున్న అసలైన నిందుతులను మంగళవారం పట్టుకొని రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ఇదే లారీపై నిందితులపై గతంలో వియం బంజర పోలీస్ స్టేషన్లో 203/2025 U`s 318(4) దీఁమా కేసు నమోదు అయినట్లు తెలిపారు. నిందుతులు ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లాకు చెందిన పసుపులేటి పవన్ కుమార్ (టిప్పర్ డ్రైవర్) వెల్లంకి త్రినాథ రామకృష్ణ (టిప్పర్ ఓనర్), అబ్బూరి రఘు (మధ్యవర్తి) ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు వివరించారు. కల్లూరు డివిజన్లో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, ఎలాంటి అక్రమ రవాణాకి ఆస్కారం లేదని పోలీస్ తనిఖీలు ముమ్మరం చేస్తామన్నారు. ధనార్ధన లక్ష్యంగా ఇలాంటి వ్యవస్థీకృత నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేస్తామని ఏసీపీ అన్నారు. ఈ కార్యక్రమశీలో రూరల్ సిఐ ముత్తు లింగయ్య, ఎస్సై వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ సేవ చేయడం అభినందనీయం: వైరా ఏసిపి సారంగపాణి

● తల్లాడ మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం







**తల్లాడ, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పాత్రికేయ వృత్తి లో సమాజాన్ని జాగృతం చేయడంతో పాటు సమాజ సేవ చేయడం అభినందనీయమని వైరా ఏసిపి సాదుల సారంగపాణి అన్నారు. తల్లాడ లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అద్దంకి సురేష్ కుటుంబానికి తల్లాడ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూ .26వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిపల్లి నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో వైరా ఏసిపి ఎస్. సారంగపాణి మాట్లాడుతూ నిత్యం సమాజ సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తల అందించడమే కాకుండా తాము కూడా సమాజాభివృద్ధికి పాటుపడాలని ఉద్దేశంతో జర్నలిస్టులు మానవతా దృక్పథంతో తోటి జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు వేతనాలు రాకపోయినా వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ సమాజ సేవ చేస్తూ జిల్లాకే తల్లాడ మండలం ప్రెస్ క్లబ్ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే వైరా డివిజన్ అధ్యక్షుడు సూతకాని ప్రేమచంద్, దుగ్గిదేవర అజయ్ కుమార్, ఎండి ముస్తఫా, మునుకూరి అప్పి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు,గొల్లమందల నాగబాబు ,జర్నలిస్టులు షేక్ మహారాజ్ (రోబో) రుద్రాక్ష నరసింహ చారి, గురజాల నారాయణరావు, పున్నం శ్రీనివాసరావు, కిషోర్, ధూపాటి నరేష్ రాజు, షేక్ సైదా, తేలూరి చిన్న ఏసు, ప్రసాదు, మేడి బసవయ్య పాల్గొన్నారు.

# నిందితుల అరెస్టు రిమాండ్‌కు తరలింపు

● సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తులింగం

**వేంసూరు, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉచిత ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులను రిమాండ్ చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్తులింగం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆ రాష్ట్ర ప్రజలకు ఇచ్చే ఉచిత ఇసుకను ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం కడప గ్రామానికి చెందిన పాటిబండ్ల పార్ధసారది చౌదరి, పార్ధసారది అనే వ్యక్తి దారి మళ్ళించి, తనకు ఉన్న 3 లారీల ద్వారా అట్టి ఉచిత ఇసుకను కొవ్వూరు గోదావరి నది ఇసుక ర్యాంప్ నుండి తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో సరిహద్దు మండలాలైన సత్తుపల్లి, వేంసూర్ గ్రామాలకు తీసుకొని వచ్చి అమ్ముతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చట్టాలకు వ్యతిరేకంగా ఆర్గనైజడ్



పద్ధతిలో మధ్యవర్తులను పెట్టుకుని అక్రమ ఇసుక దందా చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున నష్టం కలిగిస్తుండడంతో, ఇతని పలుమార్లు పట్టుకొని ఇప్పటివరకు ఎనిమిది కేసులు నమోదు చేయడం జరిగినది అని తెలిపారు. అయినా ఇతను పద్ధతి మార్చుకోకుండా 30 మార్చి 2026 న తన యొక్క AP 16 TJ 4888 లారీలో కొవ్వూరు గోదావరి నది ఇసుక ర్యాంప్ యందు ఇసుకను లోడ్ చేసుకొని అక్రమంగా తన లారీ డ్రైవరు అయిన ఈదర విష్ణు వర్ధన్ ద్వారా, కల్లూరుగూడెం గ్రామం యందు ఉన్న తన మధ్యవర్తి ద్వారా, కల్లూరు గూడెం పంపి అక్కడ ఇసుకను అమ్ముతుండగా, వేంసూర్ ఎస్ఐ కవిత, తన సిబ్బంది లారీ డ్రైవర్ను ఇసుక లారీ తో సహా పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది అని తెలిపారు. విచారణలో పాటిబండ్ల పార్ధసారథి, అతని మధ్యవర్తి ఆముదాల మధు ప్రమేయము బయటపడడంతో వారిపై చీటింగ్, ఆర్గనైజేడ్ క్రైమ్ క్రింద కేసు నమోదు చేయ నైనది. ఆరోజు నుండి నిందితుడు పాటిబండ్ల పార్ధసారది చౌదరి కడప, రెడ్డిగూడెం మండలం తప్పించుకొని తిరుగు చుండగా కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు హైదరాబాదు రామోజీ పిల్మ్ సిటీ దగ్గరలో పార్ధసారది చౌదరిని, కల్లూరుగూడెం వద్ద ఆముదాల మధుని అరెస్టు చేసి సత్తుపల్లి కోర్టు నందు హాజరు పరిచామని అన్నారు.

# తల్లి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి: బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి





**చిట్యాల మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి 5వ వార్షికోత్సవ సందర్భంగా అతనికి ప్రత్యేక పూజలు గత నాలుగు రోజులు నుండి నిర్వహించడం జరుగుతుంది దానిలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గలి సభ్యురాలు భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ రెడ్డి. పాల్గొని రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రత్యేకలి పూజలు చేశారు అనంతరం కీర్తి రెడ్డి గారు మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని తల్లి ఆశీస్సులు అందరికీ ఎల్లవేళలా ఉండాలని గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి కృపతోనే వారి కుటుంబాలు సుఖసంతోషాలతో వీర జిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అతని కృప ప్రజలందరికీ ఉండాలని వేడుకున్నానని ఆమె అన్నారు.అనంతరం కమిటీ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో కీర్తి రెడ్డి గారిని శాలువాతో ఘనంగా సన్మానించారుకార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు బుర్ర రాజకుమార్ గుర్రపు రాజు బుర్ర నరేష్ అందాల పెల్లి శ్రీనివాస్‌బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ చింతల రాజేందర్ వల్లాల ప్రవీణ్ గుండా మణికుమార్ కిసారపు ప్రభాకర్ పెరుమాండ్ల రాజు బుర్ర రాహుల్ బుర్ర తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కౌన్సిలర్ రాంబాబు జన్మదిన వేడుకలు

● పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీతో సేవా కార్యక్రమం ● కేక్ కట్ చేసి కార్యక్రమం ప్రారంభించిన చైర్మన్ దారావత్ మోహన్ నాయక్

**కల్లూరు, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్ కు చెందిన 16వ వార్డు కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు జన్మదిన వేడుకలు మెయిన్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రజలకు ఉపయోగపడే విధంగా రాంబాబు పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండుతున్న ఎండల మధ్య ప్రజలకు చల్లదనం అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టడం విశేషంగా నిలిచింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి దాతగా కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు వ్యవహరించారు. ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. పుట్టినరోజును కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా, సామాజిక సేవకు అంకితం చేయడం ద్వారా ఆయన





ప్రత్యేకతను చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్ కేక్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ప్రజలతో కలిసిమెలిసి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వేసవిలో దాహంతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఈ మజ్జిగ పంపిణీ ఎంతో ఉపశమనం కలిగిస్తోందని స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని వారు అభిలషించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, యువకులు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలకు సేవ చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు, శీలం కృష్ణారెడ్డి, యాస శ్రీకాంత్, బైర్ల కాంతారావు, నోటి కృష్ణారెడ్డి, ధరావత్ రవికుమార్, కుంచాల గురవయ్య, రామారావు, కొత్తపల్లి వీరేంద్ర పలువురు పాల్గొన్నారు

# రూ.కోటితో 17 ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు: కరీంనగర్‌లో ఫిట్‌నెస్‌కు కొత్త ఊపు

**- కిసాన్ నగర్, దుర్శేడు ప్రాంతాల్లో ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

**- కమాన్‌పూర్‌లో ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన...**










**కరీంనగర్,మే05(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రోత్సహిస్తున్న "ఫిట్ ఇండియా" కార్యక్రమానికి అనుగుణంగా కరీంనగర్ నగరంలో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు వేగవంతమైంది. సుమారు రూ.1 కోట్ల వ్యయంతో నగరంలోని 17 డివిజన్లలో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. నాల్కో సంస్థ సీఎస్సార్ నిధుల సహకారంతో మలయప్ప ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.ఈ క్రమంలో కిసాన్ నగర్ అంబేద్కర్ యూత్ క్లబ్ సమీపంలో మరియు దుర్శేడు ప్రాంతంలో ఏర్పాటు చేసిన రెండు ఓపెన్ జిమ్‌లను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ నేత జె. సంగప్పతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మలయప్ప ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ గడ్డం అరుంజయ్, గడ్డం అనూష మాట్లాడుతూ, పూర్తిగా ప్రైవేట్ సంస్థల సీఎస్సార్ నిధులతోనే జిమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నగర ప్రజలు ఆరోగ్యంపై దృష్టి సారించేందుకు ఈ ఓపెన్ జిమ్‌లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ, రోజువారీ బిజీ జీవితంలో శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమని, ప్రజలు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం ఆయన కొత్తపల్లి మండలం కమాన్‌పూర్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గత ఆరు సంవత్సరాల్లో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా మంజూరైన నిధులతో సీసీ రోడ్లు సహా పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు.

## ఆర్థిక లావాదేవీల కారణంగా ఇంటి సామాన్లు బయట పారేవేసిన రత్నమ్మ

**• లబోదిబో మంటున్న బాధితులు**



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు నియోజకవర్గం ఈడిగపల్లి గ్రామంలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. ఆర్థిక లావాదేవీల కారణంగా రాత్రికి రాత్రే ఇంటిలో ఉన్న సామాన్లను బయటకు పారవేయడంతో ఓ కుటుంబం రోడ్డున పడి లబోదిబోమంటున్నారు. ఈడిగపల్లి గ్రామంలో కాపురం ఉంటున్న సి రెడ్డమ్మకు చెందిన ఆస్తిని తమ్ముడైన రెడ్డి శేఖర్ మదనపల్లి కు చెందిన రత్నమ్మకు తాకట్టు పెట్టి అప్పు తీసుకున్నాడు. రత్నమ్మ,కు ఇవ్వవలసిన అప్పు రెడ్డి శేఖర్ చెల్లించకపోవడంతో రత్నమ్మ కొంతమంది వ్యక్తులతో కలిసి రెడ్డమ్మ ఇంటిపై దాడి చేసి ఇంటిలోని సామాగ్రిని బలవంతరంగా బయట పారవేసి ఇంటికి తాళాలు వేసారని ఆమె అన్నారు.ఘటనపై బాధితురాలు రెడ్డమ్మ మాట్లాడుతూ ఈ వివాదంపై కోర్టులో దావా ఉన్నట్లు తెలిపారు. తమపై రత్నమ్మ తరచు వివాదాస్పదంగా నడుచుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై గ్రామంలో గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు రత్నమ్మతో రాజీ చేసేందుకు ప్రయత్నించినా ఫలితం దక్కలేదని ఆమె వాపోయారు. అర్ధరాత్రి తమ సామాగ్రిని బయట వేయడంతో రాత్రంతా ఇంటిబయటే జాగారం చేశామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తమకు న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.

## మానేర్ CNC లేజర్ హబ్ ప్రారంభం: కరీంనగర్ పరిశ్రమలకు కొత్త ఊపు...



**కరీంనగర్,మే05(పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక పరిశ్రమల అభివృద్ధికి దోహదం చేసే దిశగా కరీంనగర్ పట్టణంలోని బొమ్మకల్ ఆటోనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "మానేర్ CNC లేజర్ హబ్"ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. ఆధునిక సాంకేతికతతో ఏర్పాటైన ఈ యూనిట్ పరిశ్రమలకు అవసరమైన కట్టింగ్, డిజైన్ పనులను వేగవంతంగా, నాణ్యతతో అందించనుందని నిర్వాహకులు తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సునీల్ రావు, బీజేపీ మైనార్టీ మోర్చా నేత ఎండి ముజీబ్, హబ్ నిర్వాహకుడు మహమ్మద్ బషీరుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనిట్‌లో ఏర్పాటు చేసిన యంత్రాలను పరిశీలించిన కేంద్ర మంత్రి, ఆధునిక టెక్నాలజీతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.మానేర్ జబీజ లేజర్ హబ్ ద్వారా మెటల్ కట్టింగ్, డిజైనింగ్, ఇండస్ట్రియల్ ఫాబ్రికేషన్ వంటి సేవలు ఒకేచోట లభిస్తాయని, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఇది ఉపయోగకరంగా మారుతుందని నిర్వాహకులు వెల్లడించారు. స్థానిక వ్యాపారులు ఇతర నగరాలకు వెళ్లకుండా ఇక్కడే సేవలు పొందగలరని చెప్పారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఇలాంటి పరిశ్రమలు స్థాపించడంతో ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు లభిస్తుందని, యువత స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి ప్రోత్సాహం అందిస్తోందని, ఇలాంటి యూనిట్లు మరింత పెరగాలని ఆకాంక్షించారు.

## ప్రతిభావంతులైన పేద విద్యార్థుల చేయూత కోసం 'కపిల్ విద్యా వారధి' (సంక్షేమ ట్రస్ట్)

**- దరఖాస్తుకు ఆఖరు తేది మే 15 , 20న అర్హత పరీక్ష...**



**కరీంనగర్,మే05(పిసిడబ్ల్యూ న్యూస్):** పదో తరగతి పూర్తి చేసుకుని, ఆర్థిక ఇబ్బందుల వల్ల పై చదువులకు దూరమవుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ఆదుకోవడానికి చేయూతనందించడానికి "కపిల్ విద్యా వారధి" (సంక్షేమ ట్రస్ట్) ముందుకొచ్చింది. పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలల్లో ( 2025-26) విద్యా సంవత్సరంలో విద్యను అభ్యసించి, 520 మార్కులు సాధించిన విద్యార్థులు తమకు ఇష్టమైన రంగంలో స్థిరపడే వరకు అయ్యే ఖర్చులతో పాటు, వారికి మానసిక ధైర్యాన్ని, నైపుణ్యాన్ని అందించడమే కపిల్ విద్యా వారధి సంక్షేమ ట్రస్ట్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ పథకం కింద లబ్ధి పొందాలనుకునే విద్యార్థులకు కరీంనగర్లోని సరస్వతి శిశు మందిర్లో మే 20 న అర్హత పరీక్ష ఉదయం 10గంటల నుండి 12 గంటల వరకు ఉంటుందని తెలిపారు. అర్హత పరీక్ష . పదో తరగతి సిలబస్ (గణితం, ఫిజికల్ సైన్స్, బయోసైన్స్ & ఇంగ్లీష్) ఆధారంగా ప్రశ్నపత్రం కేవలం ఇంగ్లీష్ మీడియంలోనే ఉంటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు లేని వారు, సింగిల్ పేరెంట్ పిల్లలుఆర్థికంగా వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఉంటుందని, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వరంగల్ (వరంగల్ అర్బన్), హన్మకొండ (వరంగల్ రూరల్), జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ, ములుగు, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి, అర్హతా పరీక్ష రాయడానికి అర్హులు అని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు మే 15 లోపు www.kapilvidyavaradhi.org వెబ్‌సైట్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు అప్పిడి రాజిరెడ్డి: 98485 26865 గీకురు శ్రీనివాస్: 99854 82292 లను చరవాణి నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## వరంగల్‌లో జరిగే రైతు సంగ్రామ సదస్సును విజయవంతం చేయండి: మొర్రిరాజు యాదవ్ పిలుపు




**మల్లంపల్లి మండల ప్రతినిధి మే 05 (పిసిడబ్ల్యు న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేపు వరంగల్‌లో నిర్వహించనున్న రైతు సంగ్రామ సదస్సుకు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని బిఆర్ఎస్ మల్లంపల్లి మండల మాజీ యువజన అధ్యక్షుడు మొర్రిరాజు యాదవ్ పిలుపునిచ్చారం. ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా, రైతులకు ప్రకటించిన 6 గ్యారంటీలు అమలులో విఫలమైందన్నారు.రాష్ట్రంలో రైతులను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని, రుణమాఫీ అందని రైతులు ఇప్పటికీ ఉన్నారని పేర్కొన్నారు. కౌలు రైతులను గుర్తించి రైతుబంధు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఆ విషయాన్ని కూడా పట్టించుకోవడం లేదని విమర్శించారు.రైతులు యూరియా కొరతతో ఇబ్బందులు పడిన సందర్భాలు ఉన్నాయని, ప్రస్తుతం ధాన్యం అమ్మకానికి కూడా కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంట కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు దళారులకు తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి వస్తోందని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు సరైన సహాయం అందలేదని కూడా ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు నిరుత్సాహపడవద్దని, బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ రైతు పక్షాన పోరాడుతుందని తెలిపారు.రైతులను రాజులుగా మార్చిన ఘనత బిఆర్ఎస్‌కే చెందుతుందని, కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రేపటి రైతు సంగ్రామ సదస్సు ఇందుకు నాంది అవుతుందని అన్నారు.కాబట్టి, ప్రజలందరూ ఈ రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీయడానికి పెద్ద ఎత్తున సదస్సుకు హాజరుకావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మాజీ టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, మూడో వార్డు సభ్యుడు ఎండి పాషా, జిల్లా యువజన నాయకుడు మహమ్మద్ చోటు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోళ్లలో జాప్యంపై ఆగ్రహం: రైతుల సమస్యలపై స్పందించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్







**కరీంనగర్,మే 05(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా ఖాజీపూర్‌లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వడ్ల కొనుగోలు ఆలస్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాలు, తరుగు, తేమ పేరుతో బస్తాలకు అధిక కోతలు వేస్తున్నారని ఆరోపించారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. వడ్ల కొనుగోలు ప్రక్రియను తక్షణమే వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం నుంచి నిధులు అందుతున్నప్పటికీ అమలు లోపాలు ఉన్నాయని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పంట పండించడం ఒక సమస్య అయితే, అమ్మడం మరో సమస్యగా మారిందని పేర్కొన్నారు.రాష్ట్రంలో భారీ స్థాయిలో వడ్లు ఉత్పత్తి అవుతున్నప్పటికీ కొనుగోలు తక్కువగా జరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటి వరకు కొనుగోలు శాతం ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. టోకెన్ల జారీ వ్యవస్థలో అవకతవకలు ఉన్నాయని, తేమ, తరుగు పేరుతో రైతులకు నష్టం జరుగుతోందని చెప్పారు. మధ్యవర్తులు లాభపడుతుండగా రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై కూడా ఆయన విమర్శలు గుప్పించారు. సంక్షేమ పథకాల అమలు సరిగా లేదని పేర్కొంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ప్రశ్నలు లేవనెత్తారు. రైతుల సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, వడ్లకు ఎలాంటి కటింగ్ లేకుండా కనీస మద్దతు ధర చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఖబర్దార్ కేటీఆర్..

## అంతర్రాష్ట్ర దొంగలకు రాష్ట్ర ముఖ్యమంత్రికి లింకు పెడతావా..?: మంత్రి అడ్లూరి

## తీరు మార్చుకోకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు గట్టి బుద్ధి చెప్తారు..

## 2014 నుండి 23 వరకు జరిగిన దోపిడీ, దొంగతనాలు, హత్యలకు నాటి సీఎం కేసీఆర్ బాధ్యత వహిస్తాడా..?

## బండి సంజయ్‌కి దమ్ముంటే కాళేశ్వరం కేసులో కేసీఆర్ కేటీఆర్ కు సీబీఐ ద్వారా నోటీసులు ఇప్పించాలి..

## కరీంనగర్‌లో పీఎంజే జువెల్లరీ బాధితులను పరామర్శించిన మంత్రి అడ్లూరి..





**కరీంనగర్ జిల్లా మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని లేదంటే రాష్ట్రంలోని 33 జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తల నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. కరీంనగర్ లో పీఎంజే జ్యువెల్లరీ షాప్ లో ఆదివారం జరిగిన సంఘటనలు గాయపడ్డ బాధితులను కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో మంత్రి అడ్లూరి మంగళవారం పరామర్శించారు. అనంతరం కరీంనగర్ లోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ జువెల్లరీ షాప్ లో జరిగిన దొంగతనం కాల్పులఘటన దురాదృష్టకరమని మంత్రి అడ్లూరి అన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా రెక్కీ నిర్వహించి పక్కా ప్రణాళిక ప్రకారం దొంగతనం చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి వివరించారు. కరీంనగర్ దొంగతనం కేసులో నిందితులను పట్టుకోవడానికి 15 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, నేరస్తులను పట్టుకోవడానికి ఇతర రాష్ట్రాల పోలీసుల సహకారం తీసుకుంటున్నామని మంత్రి వివరించారు. బాధితుల పరామర్శ పేరుతో కరీంనగర్ కు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోటికి వచ్చిన విధంగా మాట్లాడారని మంత్రి మండిపడ్డారు. అంతర్రాష్ట్ర దొంగలను రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రితో పరిచయం ఉందని కేటీఆర్ మాట్లాడడం విడ్డూరంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. 2014 నుండి 2023 వరకు అధికారంలో ఉన్న టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో జరిగిన దోపిడీలు, దొంగతనాలు, హత్యలకు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహిస్తాడా అని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. అధికారంలో ఉన్న సమయంలో కేటీఆర్ అక్రమంగా సంపాదించుకొని జన్వాడాలో ఫామ్ హౌస్ నిర్మాణం చేసుకొని విలాసవంతమైన జీవితం గడుపుతున్న విషయాన్ని తెలంగాణ ప్రజలకు చూపించాలని నాటి పీసీసీ అధ్యక్షులుగా ఉన్న రేవంత్ రెడ్డి డ్రోన్ కెమెరా ద్వారా ఫామ్ హౌస్ చిత్రీకరణ చేస్తే నాటి ప్రభుత్వం రేవంత్ రెడ్డిపై అక్రమ కేసు బనాయించి చెంచల్ గుడా జైలుకి పంపించారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అక్రమ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపిన టీఆర్ఎస్ నాయకులు నేడు అంతర్రాష్ట్ర దొంగలకు ముఖ్యమంత్రికి సంబంధాలు ఉన్నాయని మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జువెల్లరీ దాడి ఘటనలో గాయపడిన వారిని పరామర్శించడానికి కాంగ్రెస్ నాయకులు రాలేదని కేటీఆర్ చేసిన ఆరోపణలు ఎలాంటి వాస్తవం లేదని మంత్రి అన్నారు. సంఘటన జరిగిన రోజు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, వెలిచాల రాజేందర్ రావు తదితరులు పరామర్శించారని మంత్రి గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో మంథనిలో జరిగిన జంట హత్యల ఘటనలో ఇద్దరు న్యాయవాదులు మరణిస్తే నాడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు ఎందుకు బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదని మంత్రి ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తి మరణ వాంగ్మూలంలో సైతం బీఆర్ఎస్ నాయకులకు తమ హత్యకు సంబంధం ఉందని చెప్పినప్పటికీ నాడు ప్రభుత్వంలో ఉన్న కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నేరెళ్ల దళితులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తే ఎందుకు నేటికీ కేటీఆర్ నోరు మెదప లేదని మంత్రి అడ్లూరి అన్నారు. కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది మరణిస్తే బాధితులను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు పరామర్శించలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి దురాదృష్ట సంఘటన జరిగిన ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సహాయక చర్యలు అందించడంలో ముందుంటున్నారని మంత్రి తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మానుకొని కాళేశ్వరం కేసులో సీబీఐ ద్వారా కేసీఆర్ కు నోటీసులు ఇప్పించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల ఫలితాలపై స్పందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. సినీ నటుడిగా రాణించి పార్టీ ప్రారంభించిన ఎనిమిది నెలల్లోనే ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఎన్టీ రామారావు కు సైతం ఓటమి తప్పలేదని గుర్తు చేశారు. దేశంలో అత్యంత ప్రమాదకరమైన పార్టీ బీజేపీ అని దళితులు, బీసీల రిజర్వేషన్లను ఎత్తివేయడానికి బీజేపీ కుట్ర చేస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్ జ్యువెల్లరీ నిందితులను త్వరలోనే పట్టుకొని చట్టపరంగా శిక్షిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

# పర్నేం మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గోల్కొండ, కట్కూరి



**పరకాల,మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పర్నేం మల్లారెడ్డి నియమితులయ్యారు. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న అంకితభావం, నిబద్ధతను గుర్తించిన అధిష్ఠానం ఈ బాధ్యతలను ఆయనకు అప్పగించింది. మల్లారెడ్డి నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం రోజున జరిగిన ఒక కార్యక్రమంలో మాజీ ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం, పరకాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరు దేవేందర్ రెడ్డి మల్లారెడ్డిని ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "మల్లారెడ్డి నాయకత్వంలో నడికూడ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నాం. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి ఆయన కృషి చేస్తారని నమ్ముతున్నాం."

**కృతజ్ఞతలు తెలిపిన మల్లారెడ్డి**

తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి తనకు మద్దతుగా నిలిచిన నాయకులకు మల్లారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకొని మండలంలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేయడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్‌ను కలిసిన గోల్కొండ సదానందం



**హనుమకొండ, మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ను ఓడిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం మర్యాదపూర్వకంగా కలిశారు. హన్మకొండలోని ఆయన నివాసంలో సోమవారం రోజున కలిసిన గోల్కొండ సదానందం ధర్మారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం వరంగల్ జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, బిల్డర్ అసోసియేషన్ చైర్మన్ ఎర్రబెల్లి సిద్ధార్థ తిరుపతిరెడ్డి కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి రావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా గోల్కొండ సదానందం మాట్లాడుతూ.. ధర్మారం గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణం పూర్తి చేశామని, త్వరలో జరగనున్న విగ్రహ ప్రతిష్టాపన, ప్రారంభోత్సవ కార్యక్రమానికి బండ ప్రకాష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆశీర్వదించాలని కోరినట్లు తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిప్యూటీ చైర్మన్, తప్పకుండా కార్యక్రమానికి హాజరవుతానని హామీ ఇచ్చారు.

# డిసిసి అధ్యక్షులను శాలువాతో సత్కరించిన మామిండ్ల సురేష్



**హనుమకొండ టౌన్,మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** డిసిసి కార్యవర్గ సభ్యునిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా, పార్టీ ముఖ్య నేతలను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆశీస్సులతో, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇనుగాల వెంకట్రాం రెడ్డి లను కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పదవి దక్కేలా ప్రోత్సహించినందుకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వెంకట్రాం రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాకు అండగా నిలిచినబట్టి శ్రీనివాస్, ఈవీ శ్రీనివాసరావు, 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, డివిజన్ కాంగ్రెస్ నాయకులకు హృదయపూర్వక మామిండ్ల సురేష్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామిళ్ళ సురేష్ మాట్లాడుతూ... "నాపై నమ్మకంతో పార్టీ అప్పగించిన ఈ బాధ్యత నాకు మరింత బలాన్ని ఇచ్చింది. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. పార్టీ బలోపేతం కోసం ఏ పని అప్పగించినా క్రమశిక్షణతో పూర్తి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను."ప్రజలకు రుణపడి ఉంటాను ముఖ్యంగా 31వ డివిజన్ ప్రజల ఆదరాభిమానాల వల్లే తనకు ఈ గుర్తింపు లభించిందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని, డివిజన్ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

# తీర్పు ఒకటి చాలు.. సత్యం గెలిచిందని చెప్పడానికి..!




రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను, ప్రశ్నించే తత్వాన్ని అణచివేయాలని చూసినప్పుడు న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులే ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్షగా నిలుస్తాయి. హనుమకొండ జిల్లా సెషన్స్ కోర్టు తాజాగా వెలువరించిన తీర్పు అక్షరాలా ఇదే విషయాన్ని నిరూపించింది. మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు కంచెర్ల బద్రి, జర్నలిస్టు దామెర రాజేందర్‌లపై మోపిన అత్యంత కఠినమైన 'ఉపా' (ఖూఙాూ) కేసును కొట్టివేస్తూ గౌరవ న్యాయమూర్తి మంత్రి రామకృష్ణ సునీత గారు ఇచ్చిన తీర్పు, అక్రమ కేసుల కోటలను బద్దలు కొట్టింది. సత్యం వైపు నిలబడటానికి ఒక్క తీర్పు చాలని ఈ పరిణామం చాటిచెప్పింది. ఈ కేసు ప్రారంభం నుంచీ అనేక అనుమానాలకు తావిచ్చింది. ఒక పక్క ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి స్కాలర్‌గా ఉంటూ విద్యార్థి సమస్యలపై గళమెత్తుతున్న బద్రి, మరోపక్క వరంగల్ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై నిశితంగా వార్తాకథనాలు రాస్తున్న రాజేందర్.. ఈ ఇద్దరినీ లక్ష్యంగా చేసుకోవడం వెనుక ఉన్న అసలు కారణం కక్షసాధింపు తప్ప మరొకటి కాదని న్యాయవాదుల వాదనలతో స్పష్టమైంది. పోలీసుల కథనం ప్రకారం.. నిషేధిత పార్టీల పేరుతో బెదిరింపులకు పాల్పడ్డారని, వారి వద్ద మావోయిస్టు సాహిత్యం దొరికిందని చెప్పిన ఆరోపణలు కోర్టు బోనులో పేకమేడల్లా కూలిపోయాయి. సీనియర్ న్యాయవాది పులి సత్యనారాయణ, డాక్టర్ జిలుకర శ్రీనివాస్‌లు కోర్టులో వినిపించిన వాదనలు పోలీసుల వైఫల్యాలను నిలదీశాయి. "నిషేధిత జాబితాలో లేని పార్టీ పేరును ఎఫ్.ఐ.ఆర్.లో ఎలా చేరుస్తారు..?" అన్న పులి సత్యనారాయణ ప్రశ్న ప్రాసిక్యూషన్ దగ్గర సమాధానం లేనిదైంది. అలాగే, పోలీసులు విప్లవ సాహిత్యం అని ముద్రవేసిన పుస్తకాలు సామాన్యుల ఇళ్లలో, న్యాయవాదుల కార్యాలయాల్లో లభించే సామాన్య గ్రంథాలేనని నిరూపించడంతో పోలీసుల వాదనలోని డొల్లతనం బయటపడింది. జర్నలిస్టుగా రాజేందర్ తన వృత్తిలో భాగంగా అక్రమాలను



ప్రశ్నించినందుకు అతన్ని నేరగాడిగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. పోలీసులు ప్రయోగించే చట్టాలు నేరస్తులను శిక్షించడానికి ఉండాలి తప్ప, ప్రజా ఉద్యమకారులనో, జర్నలిస్టులనో భయపెట్టేందుకు ఉండకూడదు. కంచెర్ల బద్రి లాంటి ఉద్యమకారుడిని, రాజేందర్ లాంటి అక్షర యోధుడిని ఉపా వంటి కఠిన చట్టాల కింద బంధించి వారి గొంతు నొక్కాలనుకోవడం వ్యవస్థల వైఫల్యమే. అయితే, న్యాయస్థానం ఈ కుట్రను ఛేదించి, సాక్ష్యాధారాలు లేని ఈ కేసును కొట్టివేయడం ద్వారా బాధితులకు ఊపిరినిచ్చింది. చివరగా, ఈ తీర్పు కేవలం ఇద్దరు వ్యక్తుల విడుదల మాత్రమే కాదు. ఇది అణచివేతకు వ్యతిరేకంగా అక్షరం, ఆశయం సాధించిన గొప్ప విజయం. తప్పుడు కేసులు పెట్టి జైళ్లలో మగ్గేలా చేయొచ్చు ఏమో కానీ, సత్యాన్ని శాశ్వతంగా దాచలేమని ఈ తీర్పు మరోసారి గర్వంగా ప్రకటించింది. అవును, ఒక్క తీర్పు చాలు.. సత్యం గెలిచిందని ప్రపంచానికి చాటి చెప్పడానికి..!

**- బాధితులు రాజేందర్ దామెర (దారా), కంచర్ల బద్రీ**



# మోదీ నాయకత్వమే దేశానికి శ్రీరామ రక్ష

• మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు • మోదీ సభ విజయానికి ఖమ్మంలో వాల్ రైటింగ్ చైతన్యం • వాల్ రైటింగ్‌తో ప్రారంభమైన ప్రజా చైతన్యం • హైదరాబాద్ సభకు భారీగా తరలి వెళ్లాలి • రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు






**ఖమ్మం ప్రతినిధి, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మోదీ నాయకత్వమే దేశానికి శ్రీరామ రక్షని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు మరికొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉండగా, ఖమ్మం జిల్లాలో రాజకీయ ఉత్సాహం ఊపందుకుంది. ఈనెల 10వ తేదీన హైదరాబాదులో జరిగే మోదీ సభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో, పార్టీ శ్రేణులు ఇప్పటికే చురుకుగా కదిలాయి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోంగూర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం జెడ్పీ సెంటర్ ప్రాంతంలో నిర్వహించిన వాల్ రైటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశాభివృద్ధి దిశగా మోదీ చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా ప్రతి కార్యకర్త ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం కేవలం గోడలపై నినాదాలు రాయడం మాత్రమే కాకుండా, ప్రతి కార్యకర్త హృదయంలో దేశభక్తి జ్వాలను రగిలించే ప్రయత్నంగా కనిపించింది. యువత నుండి వృద్ధుల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని, తమ మద్దతును వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా నాయకులకు ప్రత్యేకంగా సూచనలు చేస్తూ, హైదరాబాదులో జరిగే సభకు భారీగా తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సభ ద్వారా తెలంగాణ ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు దేశ నాయకత్వానికి చేరుతాయని నాయకులు అభిప్రాయపడ్డారు. మొత్తంగా, మోదీ పర్యటనను విజయవంతం చేయాలనే సంకల్పంతో ఖమ్మం జిల్లాలో పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగుతున్న దృశ్యం, రాజకీయ చైతన్యానికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రుద్ర ప్రదీప్, మోతుకూరి నారాయణరావు, అల్లిక అంజయ్య, గడిల నరేష్, మారుతి వీరభద్ర ప్రసాద్, పిల్లలమర్రి వెంకట్, మందా సరస్వతి, బోయినపల్లి చంద్రశేఖర్, ధనియాకుల వెంకటనారాయణ, గజ్జల శ్రీనివాస్ శ్యామ్, పసుమర్తి సంతోష్ నాగమణి, ఖాదర్ నాయకులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి: సిపిఎం మండల పార్టీ కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి



**మహబూబాబాద్ మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దుడ్డెర రామ్మూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని మల్యాల గ్రామంలో వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం మహబూబాబాద్ మండల వ్యాప్తంగా అకాల వర్షాల కారణంగా వరి ధాన్యంతో పాటు మొక్కజొన్నలు తడిసి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. తడిసిన ధాన్యాన్ని సీలింగ్ లేకుండా కొనాలని రైతులకు సరిపడ గోనే సంచులు అందజేయాలని, లారీలను తెప్పించి నిల్వలను తరలించాలని కోరారు. మొక్కజొన్న కొనుగోలు పై ఎలాంటి సీలింగ్ లేకుండా రైతులు పండించిన ప్రతి గింజలు సేకరించాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. పరిశీలించిన వారిలో మండల పార్టీ నాయకులు చేపూరి గణేష్ రైతులు భూక్యబాలు, మూడు వాసు, గోగుల యాదగిరి, గుంత వెంకన్న, చంద నరసింహారావు, మట్టిపల్లి శివాజీ, తదితరులు ఉన్నారు.

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కే వెంక రెడ్డి



**రామన్నపేట మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ కే వెంకటరెడ్డి రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం విద్యా ఆగ్రో రైస్ మిల్లును తనిఖీ చేశారు. జనంపల్లి లో ఉన్న సాయి శ్రీ రైస్ మిల్లు కూడా సందర్శించారు. ఇట్టి మిల్లులో ఉన్నటువంటి లారీలను వెంటవెంటనే ఖాళీ చేయించి తిరిగి సెంటర్లకు పంపవలసిందిగా మిల్లుల యాజమాన్యం వారిని ఆదేశించినారు . మిల్లు వద్ద సరిపోను హమాలీలను, ఏర్పాట్లను వెంటనే పెంపొందించి త్వరితంగా లారీలను ఖాళీ చేయించి మండలంలోని రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడ వలసినదిగా ఆదేశించినారు. వీరి వెంట డి ఎం సి ఎస్ హరికృష్ణ, డిసిఎస్ఓ ఏ రోజా, తాసిల్దార్ లాల్ బహదూర్ శాస్త్రి , డిటిసిఎస్ బాలమణి కే సురేష్ రెడ్డి , ఆర్ఐ శోభ జిపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## HFI సౌత్ జోన్ హ్యాండ్‌బాల్ పోటీల్లో తెలంగాణ జట్ల ప్రతిభ
## క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా



**కరీంనగర్ టౌన్ మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** హ్యాండ్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన 41వ సౌత్ జోన్ జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్ పురుషులు మరియు మహిళల విభాగాల్లో ఈ నెల 28 నుండి 30 వరకు హన్మకొండలో విజయవంతంగా జరిగింది. ఈ పోటీలలో తెలంగాణ పురుషుల జట్టు సిల్వర్ మెడల్, మహిళల జట్టు బ్రాంజ్ మెడల్ సాధించి రాష్ట్రానికి కీర్తి తీసుకువచ్చాయి. ఈ విజయాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఆరుగురు క్రీడాకారులు తెలంగాణ జట్టులో కీలక పాత్ర పోషించారు. వారు: ఎస్. అమరేందర్, ఎ. సాయి కృష్ణ, జె. రాజు, టీ. జితేందర్, ఎ. సంపూర్ణ, బి. యోగేశ్వరి. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి పథకాలు సాధించిన ఈ క్రీడాకారులను కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా అభినందించారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ ఈ విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. అభినందనలు తెలిపిన వారిలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు నందెల్లి మహిపాల్, కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, పేట సంఘం అధ్యక్షుడు బాబు శ్రీనివాస్, కార్యదర్శి ఆడెపు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కొత్త సతీష్ రెడ్డి, కాసర్ల ఆనంద్ కుమార్, ట్రెజరర్ నమిలికొండ ప్రభాకర్, సంయుక్త కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, కోచ్ మూల వెంకటేష్, ఈసీ సభ్యుడు దాసరి మల్లేశం, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## రామన్నపేట ఆసుపత్రిలో నేతన్నకు ఆరోగ్య భద్రత మెగా వైద్య శిబిరం






**రామన్నపేట మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక పట్టణ కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకై ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేతన్నకు ఆరోగ్య భద్రత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ ప్రారంభించారు. ఈ శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, కంటి వైద్యులు తమ వైద్య సేవలను అందించారు. అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించారు. శ్వాస కోశ లక్షణాలు ఉన్నవారికి ఛాతి ఎక్స్ రేలు కూడా తీశారు. ఈ శిబిరంలో మొత్తం 75మందికి గాను, 50మంది మగవారికి, 25 మంది స్త్రీలకు వివిధ రకముల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ శ్వేతా ప్రియాంక, సర్పంచ్ గరిక సత్యనారాయణ, రామన్నపేట చేనేత సహకార సంఘ అధ్యక్షులు జెల్ల వెంకటేష్, పట్టణ శాఖ అధ్యక్షులు, రచ్చ యాదగిరి, మునిపంపుల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుమన్ కళ్యాణ్, హెచ్ఈఓ గోపాల్, సూపర్వైజర్ వాణిశ్రీ, ఏఎన్ఎం లు, ఆశాలు పాల్గొన్నారు.

# బాధ్యతకు పట్టాభిషేకం..

**రాష్ట్ర నేతలకు ఖమ్మం శ్రేణుల ఘన సన్మానం**

**వెన్నంటి నిలిచిన ఖమ్మం 'సైన్యం'**

**చంద్రన్న ఆశయ సాధనే లక్ష్యం**

**పార్టీని ప్రాణం కంటే మిన్నగా ప్రేమించే వ్యక్తులకు చంద్రన్న ఎప్పుడూ అండగా ఉంటారు**



**ఖమ్మం ప్రతినిధి, మే 5 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాజకీయాల్లో పదవి కేవలం అధికారం కాదు, అది ఒక అంకితభావానికి ఇచ్చే గుర్తింపు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులుగా పునర్నియామకం పొందిన అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నర్సింహులు లను చూడగానే కార్యకర్తల్లో ఒక కొత్త ఉత్సాహం ఉరకలేసింది. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్ వేదికగా, ఖమ్మం జిల్లా పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈ సన్మాన కార్యక్రమం కేవలం ఒక అధికారిక కార్యక్రమంలా కాకుండా, ఒక కుటుంబ వేడుకలా సాగింది. పూలమాలలు, శాలువాలతో నేతలను సత్కరిస్తున్న వేళ, అక్కడ వెల్లివిరిసిన చిరునవ్వులు పార్టీ పట్ల వారికున్న అంకితభావాన్ని చాటిచెప్పాయి. **నమ్మకానికి నిలువెత్తు సాక్ష్యం.. చంద్రన్న ఆశయ సాధనే లక్ష్యం.** సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడిన మాటలు కార్యకర్తల హృదయాలను హత్తుకున్నాయి. "పార్టీని ప్రాణం కంటే మిన్నగా ప్రేమించే వ్యక్తులకు చంద్రన్న ఎప్పుడూ అండగా ఉంటారు" అని ఆయన పేర్కొన్నారు. అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నర్సింహులు గతంలో చూపిన ధైర్యం, క్రమశిక్షణే వారిని నేడు మరోసారి ఈ ఉన్నత స్థానాల్లో నిలబెట్టాయని కొనియాడారు. జిల్లా నేతలకు దిశానిర్దేశం చేస్తూ, కార్యకర్తలను కన్నబిడ్డల్లా గుండెల్లో పెట్టుకునే ఇటువంటి నాయకత్వం ఉండటం పార్టీకి కొండంత బలమని ఆయన భావోద్వేగంతో పంచుకున్నారు. ఈ పునర్నియామకం ద్వారా చంద్రబాబు నాయుడు నిఖార్సైన నాయకత్వానికి పెద్దపీట వేశారని ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కొండబాల కర్ణాకర్, కాపా కృష్ణ మోహన్, చెరుకూరి చలపతి, సామ భూపాల్ రెడ్డి, దుర్గా ప్రసాద్, గడిపుడి వెంకటేశ్వరరావు,
నల్లమోతు సత్యనారాయణ, అశ్విని కుమార్ తదితర ముఖ్య నేతలు పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, రాబోయే రోజుల్లో పార్టీ విజయకేతనం ఎగురవేయడానికి శ్రమిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## సిరిపురం దోమలపల్లి నరసింహ కుటుంబానికి బాసటగా నిలిచిన సిపిఎం గ్రామ శాఖ

**50 వేల రూపాయల చెక్కును అందజేసిన పార్టీ నాయకత్వం**



**రామన్నపేట మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** సిరిపురం సిపిఎం గ్రామ నాయకుడు దోమలపల్లి నర్సింహా ఇటీవల అనారోగ్యంతో మరణించగా సీపీఎం గ్రామ శాఖ బాసటగా నిలవడం జరిగింది. నరసింహ కుటుంబ సభ్యులకు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి నాయకత్వం చేతుల మీదుగా 50వేల రూపాయలు నరసింహ భార్య పేరున ఫిక్సడ్ డిపాజిట్ చేసి చెక్కును అందించటం జరిగింది. తను మరణించిన రోజు అంత్యక్రియలు మొత్తం పార్టీ గ్రామ శాఖ పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ దోమలపల్లి నరసింహ పార్టీ ప్రజాసంఘాల ఉద్యమంలో కీలక భూమిక పోషించాడని ప్రజల పక్షాన నిరంతరం తాపత్రేయపడేవాడని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గూరి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ సర్పంచ్ మిరియాల భాస్కర్ నాయకులు కూనూరు వెంకటేశం, మోటే స్వామి, కూనూరు గణేష్, బైరెడ్డి మధుసూదన్ రెడ్డి, సిల్వేరు రాజు, మార్త భూపాల్ రెడ్డి మరియు దోమలపల్లి నర్సింహ కుటుంబ సభ్యులు దోమల పెల్లి మల్లేశం, లక్ష్మణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నిత్యావసర సరుకుల పంపిణి




**హైదరాబాద్, మే 05(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్యవైశ్య సంఘం ఇసామియా బజార్ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమంలో భాగంగా మంగళవారం 29 మంది పేద ప్రజలకు నిత్యావసర వస్తువులు, ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్యవైశ్య సంఘం ఇసామియా బజార్ అధ్యక్షుడు కల్వకుంట్ల శ్రీనివాస్ గుప్తా అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కూన వెంకట గోపాల కృష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్య వైశ్యులు తమకు తోచిన విధంగా పేదలకు ఆర్థిక సహాయం అందించేకు ముందుకు రావాలని కోరారు. తనవంతు సహాయంగా 30 మందికి బ్లాంకెట్స్ అందించనున్నట్లు ఆయన తెలిపారు. గాదె మహేష్, కొక్కొండ నిఖిలేష్, కొమ్మిశెట్టి అనిల్ కుమార్, విప్పల అనిల్ కుమార్, ఎర్రం లక్ష్మణ్, బెజ్జిగం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.